తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 25 మార్చి 2025 | పేజీలు-23

## ఏప్రిల్ 7న, 10వ.తరగతి మూల్యాంకన




# కేసీఆర్ ధీమా.... ఏంటీ?

కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?

కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి

రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు.



మళ్లీ నేనే సీఎం.. రాస్కో సాంబా.. అంటూ గబ్బర్‌సింగ్ రేంజ్‌లో డైలాగులు కొడుతున్నారు కేసీఆర్. ఫాంహౌజ్‌లో తనను కలిసిన బీఆర్ఎస్ నాయకుల ముందు మాటల గారడీ చేస్తున్నారా? కేడర్‌ను కాపాడుకునేందుకు తనదైన స్టైల్‌లో కన్ఫ్యూజ్ చేస్తున్నారా? మాయల మరాఠీ, టక్కుటమారం విద్యలు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు సీఎం అయ్యేవారే కాదని.. తాము మాత్రం సింగిల్‌గా పవర్‌లోకి వస్తామని చెప్పారు. ఆనాడు మోదీ తన మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆరోపించారు.

2

# కులవివక్ష అంటరానితనంపై ప్రతిఘటన పోరాటాలు

రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్

అంబేద్కర్ అభయ హస్తం తక్షణమే అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికి 12లక్షలు ఇవ్వాలి



# అంబలి కాస్తూ......దూప తీర్చుతూ



అంబలి...మండు వేసవిలో,కరువు కాలంలో కాసింత తాగితే దాహం తీరడమే కాదు ఆకలి కూడా తగ్గుతుంది. ప్రజలకు వేసవిలో దూప తీర్చే అతి ముఖ్యమైన ద్రవ రూప ఆహారం అంబలి.తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు,పాదచారులకు అంబలి పోసి వారి దప్పికను తీర్చుతున్నారు సేవాతత్పరులు.

# కేసీఆర్ ధీమా...ఏంటీ?

హైదరాబాద్

మళ్లీ నేనే సీఎం.. రాస్కో సాంబా.. అంటూ గబ్బర్‌సింగ్ రేంజ్‌లో డైలాగులు కొడుతున్నారు కేసీఆర్. ఫాంహౌజ్‌లో తనను కలిసిన బీఆర్ఎస్ నాయకుల ముందు మాటల గారడీ చేస్తున్నారా? కేడర్‌ను కాపాడుకునేందుకు తనదైన స్టైల్‌లో కన్ఫ్యూజ్ చేస్తున్నారా? మాయల మరాఠీ, టక్కుటమారం విద్యలు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు సీఎం అయ్యేవారే కాదని.. తాము మాత్రం సింగిల్‌గా పవర్‌లోకి వస్తామని చెప్పారు. ఆనాడు మోదీ తన మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆరోపించారు. బెల్లం ఉన్న దగ్గరికే ఈగలు వస్తాయని.. ఇప్పుడు తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కస్సున లేచారు. బీఆర్ఎస్ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచండి.. మీరేమో ఫాంహౌజ్‌లోనే ఉండండి అంటూ సెటైర్లు వేశారు. మీరు ఎన్ని కలలు కన్నా.. అధికారంలోకి రావడం అసంభవం అని తేల్చి చెప్పారు సీతక్క.అటు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం గులాబీ బాస్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని.. కేసీఆర్ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. సింగిల్‌గానే కాదు.. కేసీఆర్ బీజేపీతో జతకట్టినా గెలవలేరని.. మళ్లీ అధికారం కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు. ఫాంహౌజ్‌లో ఉండి కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్ధిక విధ్వంస పునాధుల మీద.. రైజింగ్ తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని కాంగ్రెస్ చీఫ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కుటుంబం కోసం తెలంగాణ ప్రయోజనాలను పదేళ్ల పాటు ప్రధాని మోదీ ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్.రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా.. కేసీఆర్ వైఖరి మాత్రం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీకి రాకున్నా, ప్రజల్లోకి వెళ్లకున్నా.. ఫాంహౌజ్‌లో మకాం వేసి రాజకీయ మంటలు రాజేసే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. మళ్లీ గెలుస్తామని.. తాను మరోసారి ముఖ్యమంత్రి అవుతానంటూ.. కేసీఆర్ మైండ్ గేమ్ అడుతున్నారని అంటున్నారు. అమావాస్యకో, పున్నమికో.. ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు పార్టీ నేతలను రప్పించుకోవడం.. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇవ్వడం కేసీఆర్‌కు రొటీన్ ప్రోగ్రామ్‌గా మారింది.కాంగ్రెస్‌లో ఏదో అయిపోతోంది.. అన్నివర్గాల్లో వ్యతిరేకత వస్తోంది.. అంటూ ఫేక్ ప్రచారాన్ని ప్రజలపై బలంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెబుతున్నారు. ఈ కుట్రను గుర్తించే.. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా చేస్తున్న ఫేక్ ప్రచారంపై ఫైర్ అవుతున్నారు. దోచుకుని దాచుకున్న బ్లాక్ మనీతో కేటీఆరే ఇదంతా చేయిస్తున్నారని మండిపడుతున్నారు. కేటీఆర్ సోషల్ మీడియాలో.. కేసీఆర్ ఫాంహౌజ్‌లో.. ఇద్దరూ కలిసి రేవంత్ సర్కార్‌ను బద్నామ్ చేసే కుతంత్రం అమలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు కాక మీదున్నాయి. మళ్లీ తానే సీఎం అవుతానంటూ కేసీఆర్ చేస్తున్న ఈ కామెంట్స్ మైండ్ గేమ్ మినహా మరోటి కాదని.. బీఆర్ఎస్‌కు అంత సీన్ లేదని.. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని తేల్చిచెబుతున్నారు హస్తం నేతలు.

# కులవివక్ష అంటరానితనంపై ప్రతిఘటన పోరాటాలు

కల్హే ర్. 24.మార్చ్. ప్రజా జ్యోతి

నేటి ఆధునిక. కంప్యూటర్.రోబోలా యుగంలో కూడా గ్రామాల్లో కుల వివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని,అంబేద్కర్ పూలే స్ఫూర్తితో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు.

ఈరోజు అంబేద్కర్ భవన్లో కెవిపిఎస్ దళిత సామాజిక సంఘాల సమావేశం జరిగింది..

ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ

నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పూలే అంబేద్కర్ జన జాతరలు నిర్వహిస్తున్నామని అన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు..

కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ లో భాగంగా 12లక్షల రూ. లతో అంబేద్కర్ అభయహస్తం ప్రకటించిందని కానీ ఎటువంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు..

జిల్లాలో అనేక గ్రామాల్లో వివిధ రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందని అన్నారు దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల



మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్ష అంటరానితనం పై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. రాజకీయ పార్టీలు ప్రజాస్వామిక వాదులు అధికారులు సహకరించాలని కోరారు

ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంబల్ సంతోష్ జిల్లా నాయకులు కొఠారి నర్సింలు అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు బి. కాన్సిరాం సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ కెవిపిఎస్ ఖేడ్ డివిజన్ నాయకులు ఎస్ గణపతి డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మైపాల్ దళిత సంఘం అధ్యక్షులు నర్సింలు దళిత సామాజిక సంఘాల నాయకులు భీమాసేన, రఘు పందరి నారాయణ తదితరులు పాల్గొన్నారు...

కులవివక్ష అంటరానితనం పై ప్రతిఘటన పోరాటాలు..

అంబేద్కర్ అభయ హస్తం తక్షణమే అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికి 12లక్షలు ఇవ్వాలి

రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామాల్లో కుల వివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని,అంబేద్కర్ పూలే స్ఫూర్తితో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు.

ఈరోజు అంబేద్కర్ భవన్లో కెవిపిఎస్ దళిత సామాజిక సంఘాల సమావేశం జరిగింది..

ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ

నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పూలే అంబేద్కర్ జన జాతరలు నిర్వహిస్తున్నామని అన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు..

కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ లో భాగంగా 12లక్షల రూ. లతో అంబేద్కర్ అభయహస్తం ప్రకటించిందని కానీ ఎటువంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు..

జిల్లాలో అనేక గ్రామాల్లో వివిధ రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందని అన్నారు దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్ష అంటరానితనం పై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. రాజకీయ పార్టీలు ప్రజాస్వామిక వాదులు అధికారులు సహకరించాలని కోరారు

ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంబల్ సంతోష్ జిల్లా నాయకులు కొఠారి నర్సింలు అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు బి. కాన్సిరాం సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ కెవిపిఎస్ ఖేడ్ డివిజన్ నాయకులు ఎస్ గణపతి డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మైపాల్ దళిత సంఘం అధ్యక్షులు నర్సింలు దళిత సామాజిక సంఘాల నాయకులు భీమాసేన, రఘు పందరి నారాయణ తదితరులు పాల్గొన్నారు...

# అంబలి కాస్తూ.....దూప తీర్చుతూ






-పాదచారులు,గ్రామస్తుల దాహాన్ని తీరుస్తున్న అంబలి కేంద్రాలు

**నర్వ మార్చి 24 ( ప్రజా జ్యోతి )**

అంబలి...మండు వేసవిలో,కరువు కాలంలో కాసింత తాగితే దాహం తీరడమే కాదు ఆకలి కూడా తగ్గుతుంది. ప్రజలకు వేసవిలో దూప తీర్చే అతి ముఖ్యమైన ద్రవ రూప ఆహారం అంబలి.తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు,పాదచారులకు అంబలి పోసి వారి దప్పికను తీర్చుతున్నారు సేవాతత్పరులు.సోమవారం నర్వ మండల పరిధిలోని జంగరెడ్డిపల్లి లో హెూటల్ అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని నర్వ ఎస్సై కుర్మయ్య గ్రామస్తులతో కలిసి ప్రారభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామస్తులతో పాటు, జంగం రెడ్డిపల్లి మీదుగా ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు దాహార్తిని తీర్చడం తోపాటు కొంత ఆకలిని తగ్గించినట్లు అవుతుందన్నారు.దారిన పోయేవారు అక్కడ కొద్దిసేపు ఆగి అంబలిని తాగి సేద తీరుతారు. రెండు గ్లాసుల అంబలి తాగితే ఎండాకాలంలో ఎంతో హాయిగా,చల్లగా ఉంటుందన్నారు.అంబలి కేంద్రాన్ని ఏర్పాటుచేసిన అంజయ్య ను ఎస్సై కుర్మయ్య శాలువాతో సన్మానించి అభినందించారు.ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవంచుకోవాలని సూచించారు.అలాగే గ్రామం లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తు లకు సూచించారు. కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు,దొంగతనాలను నివారించవచ్చు.దొంగతనాలు,రోడ్డు ప్రమాదాలు జరిగిన కూడా సిసి కెమెరాల ద్వారా నేరస్తులను త్వరగా పట్టుకునేందుకు వీళవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విష్ణు,గ్రామస్తులు ఎం భగవంతు, రాజేశ్వర్ రెడ్డి,రాజారెడ్డి,రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాములు,వడ్ల బాలస్వామి,ఎం సాయిలు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలి





-ఏసీపి శ్రీరామ్ ఆర్య

**నాగర్ కర్నూల్, మార్చ్ 24 ప్రజా జ్యోతి**

దివ్యాంగులకు అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎసిపి శ్రీరామ్ ఆర్య అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు వట్టెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాలలో నిర్వహించిన నాల్స లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ సెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ స్కీం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరామ్ ఆర్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కులు పొందే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని సామర్థ్యాన్ని పెంచుకొనుటకు పరిస్థితులు కల్పించాలని వైకల్యం కారణంగా తక్కువ చూపు చూడరాదని వ్యక్తిగత స్వేచ్ఛను హరించరాదని అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు.వైకల్యం గల వ్యక్తులను పరిస్థితిలోనైనా హింసించడం క్రూరంగా ప్రవర్తించడం చేరాదని లైంగికంగా వేదించడం ఎవరైనా చేసినట్లయితే వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష, 50వేల ఉంచి 5 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు.తల్లిదండ్రుల నుండి,కుటుంబ సభ్యుల నుండి దివ్యాంగులను అకారణంగా వదిలివేయరాదని,వికలాంగుడు ఓటు హక్కు కలిగి ఉంటాడని విద్యాసంస్థల్లో వివక్ష లేకుండా ప్రవేశాలు కల్పించడం,అందరితో సమానంగా విద్యాత్మక అవకాశాలు కల్పించాలని అన్నారు.దివ్యాంగులకు ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని,ఉచిత న్యాయ సలహాకు 15100 కు సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోపాలరావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,పారా లీగల్ వాలంటీర్లు ఆర్.శ



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 24 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు మండలంలో రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ఊట్కూరు పోలీసులు పట్టుకున్నారు. సోమవారం అర్ధరాత్రి ఊట్కూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అవుసలోని పల్లి గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక లోడ్ తో ఉన్న ట్రాక్టర్ ను పట్టుకోనీ పోలీస్ స్టేషన్ కు తరలించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతో భవిష్యత్‌కు పునాది మెనూ ప్రకారం శుచిరుచిగా భోజనం అందించాలి

-డీఈవో రమేష్ కుమార్




**కల్వకుర్తి, మార్చ్ 24 (ప్రజా జ్యోతి):**

ప్రతి విద్యార్థిని క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్‌కు పునాది వేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం డిఇఓ రమేష్ కుమార్ కల్వకుర్తి పట్టణంలో కొనసాగుతున్న ఉరుకొండ కేజీబీవీ విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.మెనూ ప్రకారం శుచి, రుచిగా భోజనం అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

అనంతరం ఆయన 9వ తరగతి విద్యార్థినులతో మాట్లాడుతూచదువుతో పాటు తల్లిదండ్రులు మీపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్ట పడి చదవాలన్నారు.9వ తరగతి విద్యార్థుల గణిత, ఆంగ్ల, హిందీసబ్జెక్టులసామర్థ్యాలనుపరిశీలించారు. విద్యార్థుల ఏకాగ్రతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన తోపాటు ప్రిన్సిపాల్ శైలజ ఉన్నారు.



## మత సామ్రాస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

-జడ్చర్ల లోని మజీదులకు పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి



జడ్చర్ల : మార్చి 24 (ప్రజా జ్యోతి)

ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా ఇచ్చే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి సోదర భావానికి ప్రత్యేకత నిలుస్తాయని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. గత 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మసీదులకు లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులు ఉపవాస విరమణ కై పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు ఇందులో భాగంగానే సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ తో పార్టీ నియోజకవర్గంలోని అన్ని మసీదులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఇందులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మసీదుల వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ కొరకై పండ్లను పంపిణీ చేసి ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి నాయకులు మహమ్మద్ హాఫీజ్ ఉర్ రెహమాన్, రామ్మోహన్, శ్రీకాంత్, ఇంతియాజ్ ఖాన్, ప్రనీల్ చందర్, కొండల్, కరాటే శ్రీను, ముఖీద్, అబ్దుల్లా, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 38 ఫిర్యాదులు



గద్వాల మార్చి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న, 10వ.తరగతి మూల్యాంకన





-మూల్యాంకనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, మారుతి 24 ప్రజా జ్యోతి

పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ ఏడవ తేదీ నుంచి ప్రారంభం కానుందని అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని డిఓ రమేష్ కుమార్ అధికారం ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ పవర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు కానున్న పదవ తరగతి కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలోని ఏర్పాట్లు పూర్తి చేయాలని మూల్యాంకన చేసే ఉపాధ్యాయులకు కావలసిన బెంచీలు,కుర్చీల ఏర్పాటులతో పాటు జవాబు పత్రాల కోడింగ్ తదితర అంశాలపై చర్చించారు.వచ్చే ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు ఫ్యాన్లు,ఆరోగ్యానికి గురైతే ప్రథమ చికిత్స అందించేందుకు ఆరోగ్య శాఖ ద్వారా ఏఎన్ఎం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టారన్నారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తిరిగి 2 గంటలకు సాయంత్రం 6:00 వరకు స్పాట్ నిర్వహించేలా ఈ



సమయంలో ఇతర వ్యక్తులకు లోపలికి అనుమాధించే రాదని స్ట్రాంగ్ రూమ్ వద్ద డ్యూటీలో ఉన్న బందోబస్తు పోలీసులకు సూచించారు.డిఓ వెంట పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్ రావు,సహాయ అధికారి సత్యనారాయణ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొనసాగుతున్న పది పరీక్షలు






-పరీక్షలు నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ పాత్రే అత్యంత కీలకం

-డిఇఓ రమేష్ కుమార్

కల్వకుర్తి,మార్చ్ 24 (ప్రజా జ్యోతి):

నాగర్ కర్నూల్ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, సోమవారం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు 10,562 మంది విద్యార్థులకు గాను, 10,537 మంది విద్యార్థులు హాజరుకాగా, 25 మంది విద్యార్థులు నేటి ఆంగ్ల పరీక్షకు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.,కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షల నిర్వహణను డిఈఓ రమేష్ కుమార్ సోమవారం సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల ఓపెన్ చేసే ప్రక్రియను డిఈఓ పరిశీలించారు.ఎలాంటి సమస్యలు తప్పకుండా పరీక్షలను అత్యంత సజావుగా కొనసాగించాలని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.జిల్లావ్యాప్తంగా 60 పరీక్ష కేంద్రాల్లో పది పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని తెలిపారు.అంతకుముందు ఉదయం 8 గంటలకు డిఈఓ కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని 60 పరీక్షా కేంద్రాల సియస్,డిఓలతో సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ పాత్రే కీలకమని, పదవ తరగతి పరీక్షల విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి కల్వకుర్తి పట్టణంలోని 8 పరీక్ష కేంద్రాలకు, నేటి ఆంగ్ల పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను డీఈవో పరిశీలించారు. సరైన కోడ్ నెంబర్ ను సరిచేసుకొని ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను కొనసాగించాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని సూచించారు.కేంద్రాల్లోకి ఏ ఒక్కరు కూడా సెల్ ఫోన్ తీసుకురావడానికి వీళ్లు లేదని డిఇఓ స్పష్టం చేశారు. విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, తదితర సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

# బీసీలను ఆర్థికంగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్**

కల్వకుర్తి,మార్చ్ 24 (ప్రజా జ్యోతి)

కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో ఈరోజు పత్రికా సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న తెచ్చిన బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 56% ఉన్నారని చెప్పి మూడు లక్షల కోట్ల పైగా విడుదల చేసిన బడ్జెట్లో కేవలం 11 వేల కోట్లు ఇవ్వడం దారుణమని అన్నారు ఈ రాష్ట్రంలో బీసీలు 56% ఉన్నప్పుడు బడ్జెట్లో వారికి 1,50,000 కోట్ల పైగా కేటాయించాల్సింది పోయి కేవలం ముష్టి విసిరేసినట్టు 3.6% బడ్జెట్ ని బీసీలకు కేటాయించడం ద్వారా బీసీల మీద ఈరాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న కక్ష మరొకసారి బయటపడింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు నేను గొప్ప చేశానని చెప్పుకుంటూ మాటల కోతలే తప్ప చేతలు లేవని మరోసారి తేటతెలమైంది కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పినారు కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో బీసీలకు మీరన్న ప్రకారం 42 శాతం అంటే లక్ష 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు లేకపోతే మేము పోరాటం ద్వారా బీసీలకు అండగా నిలబడతామని హెచ్చరించారు, బీసీలకు మీరు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ని అసెంబ్లీలో తూతు మంత్రంగా బిల్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వం పైకి నెట్టడం అనేది మీరు చేతులు దులుపుకున్నట్టుగా మాకు అర్థమవుతుంది




మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం రాబోయే స్థానిక ఎలక్షన్లో బీసీలు అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా రాకుండా బిసి సంఘాలు అన్నీ కూడా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చందు ముదిరాజ్, బీజేవైఎం జిల్లాజనరల్ సెక్రటరీ ధన్నోజు నరేష్ చారి, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్, నాయకులు పుట్ట చంద్రశేఖర్, నాప శివ, అరవింద్ రెడ్డి, చింటూ, చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 25 ఫిర్యాదులు








నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి24:

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు.ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,ఆర్.డి. ఓ. రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన కు కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి25:







క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని వీసీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..క్షయ నారాయణ పేటను వ్యాధి రహిత జిల్లాగా మార్చడానికి మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 14,707 పరీక్షలు నిర్వహించగా 903 కేసులు నమోదు కాగా వాటిలో 185 టార్గెట్ ఉన్నాయని అందులో 183 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. టీబీ వ్యాధిని అంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డి యమ్ ఎచ్ ఓ సౌభాగ్య లక్ష్మి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిష్టమ్మ సూపరింటెండెంట్ సులోచనమ్మ శ్రీధర్, భీష్మ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవిత**





గద్వాల మార్చి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని,సభలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ,మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని,ఆర్థిక స్వావలంబన కలిగి ఉండాలని,పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే అవకాశాలను పథకాలను సద్వినియోపరుచుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.మహిళలు సాధికారత సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా మహిళలు ఆర్థికంగా బలపడాలని మరియు వారి యొక్క చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నర్సింగరావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు సంగీత తదితరులు పాల్గొన్నారు.

# అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి



నారాయణపేట జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అంబలి ఏర్పాటు చేయడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కి వచ్చే ప్రజలు, మిగతా వాళ్ళు అందరూ వేసవిలో చల్లదనానికి అంబలి తాగాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె. సుదర్శన్ రెడ్డి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆత్మారాం ఏడ్కే, కన్న జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## తాగి బండి నడిపిన వ్యక్తికి 05 రోజుల జైలు శిక్ష,రూ. 2000/- జరిమానా విధింపు

**-కోస్గి ఎస్ఐ బాలరాజు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి 24:**



నారాయణపేట జిల్లా కోస్గి టౌన్ బ్రాహ్మణ వీధి కి చెందిన ఎ.వెంకటయ్య అనే వ్యక్తి మద్యం సేవించి బండి నడుపుతుండగా కోస్గి పోలీసుల వాహనాల తనిఖీల్లో డ్రంక్ డ్రైవ్ నిర్వహిస్తే. అట్టి వ్యక్తి మద్యం అధికమోతాదులో తాగిండని అతని పై కేసు నమోదు చేసి ఈ రోజు కోర్టు డ్యూటీ ఆఫీసర్ అంబయ్య గౌడ్, కోస్గి కోర్టులో ప్రవేశపెట్టగా గౌరవ మెజిస్ట్రేట్ ఫర్వీన్ బేగం గారు, ఎ.వెంకటయ్యకు 05 రోజుల జైలు శిక్ష మరియు 2000/- రూపాయల జరిమానా విధించారు. అతనిని రిమాండ్ తరలించడమైనది అని ఎస్ఐ బాలరాజు తెలిపారు.వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మద్యం సేవించి వాహనాలు నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ హెచ్చరించారు.

## విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు శ్రీ మేధా కృషి

**-శ్రీ మేధా డీజీ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్**




**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 24 (ప్రజా జ్యోతి)**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మిధాని కాలనీ లో శనివారం శ్రీ మేధా డిజి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా శ్రీ మేధా డిజి స్కూల్ యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించేలా వ్యక్తిగత శ్రద్ధ కనబరుస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం శ్రీ మేధా డీజీ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ మేధా డీజీ స్కూల్ పై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం ఏర్పడిందని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమవంతుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా నేటి సమాజంలో విద్యార్థులు పోషించవలసిన పాత్ర గురించి వివరిస్తున్నామన్నారు. తమ స్కూల్లో విద్యనభ్యసించిన ప్రతి విద్యార్థి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,విద్య బోధన చేసిన స్కూలుకు పేరు తీసుకువచ్చి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి విచ్చేసిన సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ మేధా డీజీ స్కూల్ యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మేధా డిజి స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అక్షదీప్ జూనియర్ కాలేజ్ చైర్మన్ మహమ్మద్ అక్రమ్ అలీ, ఎస్ఎఫ్ఐ తెలంగాణ సభ్యులు కే. నెహ్రూ నాయక్,బాల్ రాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్







**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి24:**

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. వారం రోజులలో పనితీరు మెరుగుపర్చుకుని, లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆమె ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లాలోని ఉట్కూర్, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్, కోస్గి మండలాల పరిధిలో ఉపాధి హామీ పథకం పనులు, వనమహోత్సవం, స్వచ్ఛభారత్ మిషన్ కు సంబంధించి ఉపాధి సృష్టించిన నివేదిక,కార్మిక సమీకరణ,గ్రామాల వారీగా లేబర్ నివేదిక,సగటు వేతన రేటు,గ్రామాల వారీగా సగటు వేతన రేటు,వన మహోత్సవం: నర్సరీలు అంకురోత్పత్తి, 100 రోజులు పూర్తిచేసుకున్న కుటుంబాలు,సకాలంలో చెల్లింపు,ఆధార్ ఎన్ పీ సీ ఐ, తిరస్కరించబడిన లావాదేవీల పునరుత్పత్తి, జిల్లాలో మెటీరియల్ చెల్లింపు,ఎస్ బి ఎం కార్యకలాపాల పై ఎంపీడీవోలు ఎంపీవో లు ఏపీవోలు, ఈ సీ లు, టి ఏ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల తో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనుల విషయంలో అధికారులు, సిబ్బంది చాలా అలసత్వం వహిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని చెప్పారు. ఒక్కో గ్రామంలో కేవలం 8 నుంచి 10 మంది మాత్రమే ఉపాధి పనులకు రావడం ఏమిటని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో ఎంపీడీవోల పర్యవేక్షణ కొరవడిందని, ఎంపీవో లు, ఏపీవోలు, ఈ సిలు, టి ఏ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎవ్వరు కూడా సరిగ్గా పనిచేయడం లేదన్నారు. అధికారులు, ఉద్యోగులు మహబూబ్ నగర్ నుంచి వస్తున్నారో? ఎక్కడి నుంచి ఇక్కడికి వస్తున్నారో అంతా తెలుసని, మంగళవారం నుంచి ఉదయం 7 గంటల వరకు గ్రామాలలో ఉండి ఉపాధి పనులకు కూలీలను అధిక సంఖ్యలో తీసుకువెళ్లి పనుల్లో వేగం పెంచాలన్నారు. వారం రోజులలో పనితీరు మెరుగు పర్చుపోకపోతే కిందిస్థాయి సిబ్బంది నుంచి పై సాయి అధికారి వరకు చర్యలు ఉంటాయన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మిగతా జిల్లాలలో ఉపాధి హామీ పనులు, వనమహోత్సవం, స్వచ్ఛభారత్ మిషన్ పనులు బాగా జరుగుతున్నాయని, కానీ మన జిల్లాలో ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. ముఖ్యంగా మద్దూరు, కోస్గి, దామరగిద్ద మండలాలలో ఉపాధి హామీ పనులలో ప్రగతి ఏమీ లేదని చెప్పారు.ఎందుకింత నిర్లిప్తత ఉందని ఆయా మండలాల ఎంపీడీవోలు,ఎంపీఓలు ఏపీవోలను కలెక్టర్ నిలదీశారు. ఉపాధి హామీ లాంటి పెద్ద పథకాన్ని వెనుకబడిన మన జిల్లాలో ఉపయోగించుకోకపోతే ఎలా ? అని, వారం తర్వాత కూడా ఇదే పరిస్థితి ఉంటే చర్యలు తప్పక ఉంటాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ మొగులప్ప పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న పది పరీక్షలు







**-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్, (టౌన్) మార్చ్ 24 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని సోమవారం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు 10, 562 మంది విద్యార్థులకు గాను 10,537 మంది విద్యార్థులు హాజరు కాగా 25 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,తాడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణను సోమవారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసే ప్రక్రియను పరిశీలించారు.ఎలాంటి సమస్యలు లేకుండా పరీక్షలకు అత్యంత సుజావుగా కొనసాగించాలని చీఫ్ సూపర్డెంట్లను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 60 పరీక్ష గ్రైండర్లో 10 పరీక్షలు అత్యంత ప్రశాంత వాత్ర కొనసాగుతున్నాయన్నారు.కల్వకుర్తి పట్టణంలోన 8 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డి ఈ ఓ కోడ్ నెంబర్ సరి చేసుకుని ప్రశ్నాపత్రాల తరలింపు పక్రియను కొనసాగించాలన్నారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనఖీ చేసిన తర్వాతనే పరిక్షా కేంద్రంలోకి అనుమతించాలని,పరీక్ష కేంద్రంలోకి ఏ ఒక్కరు కూడా సెల్ ఫోన్ తేకూడదన్నారు.నేటి ఆంగ్ల పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 34 పరీక్షా కేంద్రాలకు నాలుగు ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు తనఖీ చేయడం జరిగిందని జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులను నమోదు కాలేదని అన్నారు.

# ఇఫ్తార్ -విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, మార్చ్ 24 (ప్రజాజ్యోతి):**

రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవ భారత్ నగర్ కాలనీ లో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ... రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని,రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్ మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పిఎసి చైర్మన్ గాంధీ అభిలషించారు.రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని,అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి



కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు.ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతిని**

హస్తినాపురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్ పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది ఈ కేసు లో సుధీర్ రెడ్డి అరెస్టు చేయాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్ మరియు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి కాలనీ చౌరస్తాలో సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు అశోక్ రాథోడ్ కొర్ర లక్ పతి నాయక్ , బాబురామ్ నాయక్, శంకర్ నాయక్ రాజు రాథోడ్ గిరిజన మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లో సుధీర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని అరెస్టు చేయకపోతే త్వరలో వేలాది మందితో డీసీపీ ఆఫీస్ ముట్టడిస్తామని అదేవిధంగా నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్, నేషనల్ మహిళా కమిషన్ కు ఆశ్రయిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షపాతి

**-లబ్ధిదారులకు రూ. 2,50,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన బండి రమేష్**



**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న కోడిరెక్కల రామారావు (తండ్రి) నాగయ్య వయస్సు 45 సంవత్సరాలు, కిడ్నీ సమస్యతో నిమ్స్ హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్నారు. భార్య రత్నకుమారి కూకట్ పల్లి లోని బొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా వారికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తుతు చేయించారు. వారికి రూ.2,50,000 రూపాయల ఎల్ఓసి మంజూరి అయ్యాయి. ఆ ఎల్ఓసి లెటర్ ను కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా రామారావు భార్య రత్నకుమారి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, శివ చౌదరి, బొట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే డబ్బులు అంగన్వాడీ టీచర్స్ లకు వెంటనే చెల్లించాలి


**-మూసాపేట సర్కిల్ కమిషనర్ వంశీ కృష్ణ కీ వినతిపత్రం అందించిన సీఐటీయూ**



**బాలానగర్, మార్చి 24 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం లోని అంగన్వాడీ టీచర్స్ లకు కులగణన సర్వే డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వకపోవడం బాధాకరం అని సీఐటీయూ నాయకులు ఎం. శంకర్ అన్నారు. సోమవారం మూసాపేట సర్కిల్ కమిషనర్ వంశీ కృష్ణ కీ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేసిన అంగన్వాడీ టీచర్స్ లకు వెంటనే ఇవ్వాలని కోరారు. సర్వే చేసిన ఇతరులకు డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్ లకు పెండింగ్ లో పెట్టడం బాధాకరం అని అన్నారు. వెంటనే చెల్లించాలి లేని పక్షం లో పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు ధర్మ రావు, అంగన్వాడీ టీచర్స్, యూనియన్ నాయకురాలు సంగీత, టీచర్స్ శశికల, వాజిదా, పుష్ప, సావిత్రి, పద్మ, చందాన, జె.కవిత, ఎం. కవిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికునికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్




**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ప్రెస్ టు ఫ్రాం ప్రైవేట్ లిమిటెడ్" లో ఎండి. రహీం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రెస్ టు ఫ్రమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో విధులకు వెళ్లడం లేదు. ఎండి రహీం అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ ఓనర్ ఎండి సతీష్ ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ ఓనర్ సతీష్, తో పలుమార్లు చర్చించి కార్మికునికి ఎండి. రహీం కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు ఎంబి రహీం, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగ్ లు ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**-జిల్లాలోని రెవిన్యూ,మున్సిపల్ పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫిరెన్స్**

**సంగారెడ్డి , మార్చ్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ రుసుము రాయితీ పథకం కింద డబ్బులు చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగులు అందజేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి టెలికాన్ఫిరెన్స్ ద్వారా జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించిన దరఖాసుదారులకు వెంటనే ప్రొసీడింగ్లు అందజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ప్రభుత్వం ఈ నెల 31 వరకు అవకాశం కల్పించిన 25% రాయితీపై అవగాహన కల్పించి 100% దరఖాసుదారులు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు సూచించారు ఇందుకోసం వివిధ ప్రచారం మాధ్యమాలను విరివిగా వినియోగించుకోవాలని ఆటోల ద్వారా, మైక్ ల ద్వారా ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీ ఓ లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ బిల్ కలెక్టర్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లతో ప్రతిరోజు సమీక్ష నిర్వహించి రోజు వారు టార్గెట్లను నిర్ణీత గడువులోగా చేరుకునేలా చర్యలు చేపట్టాలని రోజువారి పురోగతిని జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు వెంటవెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫిరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు చెల్లించి గ్రామ. పట్టణ అభివృద్ధికి సహకరించండి.

**-ఖేడ్ పురపాలక సంఘం కమిషనర్ జగ్జీవన్**

కల్హేర్. 24.మార్చ్. ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని గ్రామపంచాయతీ మున్సిపాలిటీ లలో ఉన్న ప్రజలు తమ తమ ఇంటి పనులను 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్నులు,వృత్తి వ్యాపార లైసెన్స్ మరియు నల్లా బిల్లులు వెంటనే చెల్లించి గ్రామ పట్టణ అభివృద్ధికి సహకరించాలని నారాయణఖేడ్ పురపాలక సంఘం కమిషనర్ జగ్జీవన్ అన్నారు.సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..ఇంటి పన్నులు సకాలంలో చెల్లించని వారిపై మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పన్నులు చెల్లించేవారు8688704050,9440605477,6300445437, 9440604526,9346403766 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఆన్లైన్‌లోచెల్లించేవారుhttps://cdma.cgg.gov.in/cdma_arbs/CDMA_PG/PTMenu వెబ్ సైట్ ద్వారా కూడా చెల్లించవచ్చన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ కృషి

**-ఎమ్మెల్యే. డాక్టర్ పి సంజీవరెడ్డి**



కల్హేర్. 24. మార్చ్ .ట ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని. జై భీమ్. జై బాపు. జై రాజ్యాంగ పరిరక్షణ అనే కాన్సెప్ట్ తో సంవత్సరం పొడవునా ర్యాలీలు. ప్రజలను చైతన్యవంతం చేయడానికి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క రాజ్యాంగంలో పూర్తిగా ప్రతి ఒక్కరు అమలు చేసేటట్లు దీక్ష తో కంకణ బద్ధులై రాజ్యాంగాన్ని రక్షించాలని. జాతీయ నాయకుడైన ఆత్మ గాంధీ బంధవ సంవత్సరం వేడుకలను జై బాపుగా నిర్వహిస్తున్నా . కేంద్ర ప్రభుత్వ తీరు వల్ల రాజ్యాంగం ప్రమాదంలో పడిందని చెప్పారు. ప్రజాస్వామ్యానికి ప్రజల మధ్య రాజ్యాంగం ఒక అనుసంధానమైన దారి అని. భారతదేశాన్ని కేవలం భారత రాజ్యాంగమే కాపాడుతుందని భారత రాజ్యాంగ గౌరవాన్ని కాపాడడం కొరకే నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఊరు వాడ గ్రామము తేడా లేకుండా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నియర్ నాయకులు పాల్గొన్నారు.

# స్ట్రోక్ చికిత్సలో నూతన ప్రమాణాలను నిర్దేశిస్తూ, భారతదేశంలో మొట్టమొదటి ఏహెచ్ ధృవీకృత సమగ్రమైన స్ట్రోక్ సెంటర్గా అవతరించిన అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్

(ప్రజాజ్యోతి) మార్చి 24, 2025, హైదరాబాద్:

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఏహెచ్ఏ) నుండి కాంప్రహెన్సివ్ స్ట్రోక్ సెంటర్ (సిఎస్ సి) సర్టిఫికేషన్తో, హైదరాబాద్లోని అపోలో హాస్పిటల్స్ దేశంలో స్ట్రోక్ చికిత్సకు సంబంధించి నూతన ప్రమాణాన్ని నెలకొల్పింది. ప్రత్యేక స్ట్రోక్ బృందాలు, అధునాతన ఇమేజింగ్తో స్ట్రోక్ డయాగ్నసిస్, క్రిటికల్ కేర్లో అత్యవసర ప్రతిస్పందనలతో అత్యంత కఠినమైన ప్రమాణాలను అందుకోగలదని ఏహెచ్ఏ సర్టిఫికేషన్తో హైదరాబాద్లోని అపోలో హాస్పిటల్స్ విజయవంతంగా నిరూపించుకుంది. అత్యున్నత స్ట్రోక్-కేర్ సర్టిఫికేషన్ ను పొందిన భారతదేశంలో మొట్టమొదటి సంస్థగా ఏహెచ్ఏ దీనిని గుర్తించింది. జూబ్లీ హిల్స్ లోని అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్ 24 గంటలూ పూర్తిగా అంకితం చేయబడిన, ప్రత్యేకమైన, మల్టీడిసిప్లినరీ స్ట్రోక్ బృందాన్ని కలిగి ఉంది, ఈ బృందంలో అత్యవసర వైద్యులు, న్యూరాలజిస్టులు, ఇంటర్వెన్షనల్ న్యూరో రేడియాలజిస్టులు, న్యూరో సర్జన్లు, ఇంటెన్సివిస్టులు, ప్రత్యేక నర్సింగ్ సిబ్బంది ఉన్నారు. మల్టీడిసిప్లినరీ నిపుణుల బృందంలో డాక్టర్ అలోక్ రంజన్-సీనియర్ కన్సల్టెంట్ హెచ్ఓడి న్యూరోసర్జరీ, డాక్టర్ ఇమ్రాన్ సుభాన్, సీనియర్ కన్సల్టెంట్ హెడ్ ఎమర్జెన్సీ మెడిసిన్‌బీ డాక్టర్ కె. సుబ్బారెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఇంటెన్సివిస్ట్ హెడ్ ఆఫ్ క్రిటికల్ కేర్‌బీ డాక్టర్ సురేష్ గిర్గాని, ఇంటర్వెన్షనల్ న్యూరో రేడియాలజిస్ట్ మరియు డాక్టర్ సి. రాజేష్ రెడ్డి, న్యూరాలజిస్ట్ ఉన్నారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ, "భారతదేశంలో మొట్టమొదటి ఆసుపత్రిగా ప్రతిష్ఠాత్మకమైన ఏహెచ్ఏ సర్టిఫికేషన్ సాధించడం, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతను వెల్లడిస్తుంది. సమయం, నైపుణ్యం ప్రాణాలను కాపాడుతుందని గుర్తించిన మేము మా శ్రేష్ఠత వినియోగంలో ఎలాంటి అవకాశాన్ని వదులుకోము. ఈ సర్టిఫికేషన్ రోగులకు వేగవంతమైన, అత్యంత ఖచ్చితమైన సంరక్షణ మార్గదర్శకాలకు హామీ ఇస్తుంది. సాధ్యమైనంత ఉత్తమంగా కోలుకునేలా చేస్తుంది. ఇది మా నిరంతర శ్రేష్ఠత సాధన, ప్రపంచ నాణ్యత, రోగి భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటాన్ని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత సీఈఓ, శ్రీ వి. తేజస్వి రావు మాట్లాడుతూ "ఈ - ధృవీకరణ మేము అందించే అత్యున్నత స్థాయి సంరక్షణకు గుర్తింపు, దేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను మార్చాలనే మా ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. రోగ నిర్ధారణ నుండి రీహాబిలిటేషన్ వరకు స్ట్రోక్ కేర్కు క్రాస్-డిసిప్లినరీ విధానాన్ని అవలంబించడం ద్వారా, ప్రతి రోగికి వైకల్యాన్ని తగ్గించడానికి, కోలుకోవడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన రీతిలో రూపొందించిన వైద్య సహాయం, క్రిటికల్-కేర్ మద్దతు లభిస్తుందని మేము నిర్ధారిస్తున్నాము. వ్యూహాత్మక భాగస్వామ్యాలు, నిరంతర పరిశోధన కమ్యూనిటీ ఔట్రీచ్ ద్వారా, ప్రతిచోటా రోగులు అత్యున్నత ప్రమాణాల తో చికిత్సను పొందగలిగేలా మేము స్ట్రోక్ కేర్ను పెంచుతున్నాము" అని అన్నారు. ఈ అక్రిడిటేషన్ మైలురాయి స్ట్రోక్ లక్షణాలు కనిపించటం నుండి రీ హాబిలిటేషన్, స్ట్రోక్ తరువాత రికవరీ ద్వారా రోగులకు మద్దతు ఇవ్వడం వరకూ అపోలో హాస్పిటల్స్ తీసుకున్న సమగ్ర విధానాన్ని వెల్లడిస్తుంది. తరచుగా "బ్రెయిన్ స్ట్రోక్ " గా పిలువబడే స్ట్రోక్, మెదడుకు రక్త సరఫరా సరిగా జరగనప్పుడు సంభవిస్తుంది. సాధారణంగా మూసుకుపోయిన లేదా పగిలిన నాళం కారణంగా, రక్త ప్రవాహం సరిగా లేకపోవడం జరుగుతుంది. ఈ కారణం వల్ల మాట్లాడటం, కదలడం లేదా శరీరం ఒక వైపు ఉపయోగించగల సామర్థ్యం వంటి కొన్ని శారీరక విధులను అకస్మాత్తుగా కోల్పోవడం జరుగుతుంది. వైకల్యాన్ని తగ్గించడంలో, ప్రాణాలను కాపాడడంలో వేగవంతంగా గుర్తింపు, తక్షణ చికిత్స చాలా కీలకం. హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్స్లో ఎమర్జెన్సీ మెడిసిన్ హెడ్ డాక్టర్ ఇమ్రాన్ సుభాన్ మాట్లాడుతూ, "తెలంగాణలో నిర్వహించిన అధ్యయనాలు వ్యవస్థీకృత మల్టీడిసిప్లినరీ బృందాలు అందించే స్ట్రోక్ కేర్ సేవలతో అత్యవసర స్ట్రోక్ కేసులకు చికిత్స చేయడంలో నిర్మాణాత్మక క్లినికల్ నిర్వహణను అందించాల్సిన అవసరాన్ని చూపించాయి. మా అంకితమైన అత్యవసర నంబర్ 1066 తో రోడ్డుపై ఉన్నప్పుడు కూడా రోగికి చికిత్స చేయగల రీతిలో సౌకర్యాలు కలిగిన అంబులెన్స్ లు, బాగా శిక్షణ పొందిన అత్యవసర వైద్యులు, నర్సులతో, మేము ఇప్పటికే ప్రపంచ స్థాయి స్ట్రోక్ కేర్ను అందిస్తున్నాము. భారతదేశంలో మొట్టమొదటి ఏహెచ్ఏ -ధృవీకృత సమగ్ర స్ట్రోక్ సెంటర్గా ఉండటం గర్వకారణం" అని అన్నారు. జీవనశైలి మార్పులతో భారతదేశం స్ట్రోక్ విషయంలో గణనీయమైన ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అనేక ప్రాంతాలలో, అవగాహన లేకపోవడం, తగినంత అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు అందుబాటులో ఉండక పోవటం చేత సమయానికి తగిన చికిత్స అందించటం కష్టమవుతుంది. ఈ కారణం చేత రోగుల నాడీ వ్యవస్థ దెబ్బతినడం లేదా మరణంతో సహా అధ్వాన్నమైన ఫలితాలకు దారితీస్తుంది. ఇప్పుడు, అపోలో హాస్పిటల్స్ వద్ద, కొత్త ఏహెచ్ఏ-సర్టిఫైడ్ కాంప్రహెన్సివ్ స్ట్రోక్ సెంటర్ స్ట్రోక్ కేసులను ఎలా గుర్తించవచ్చు, చికిత్స చేయవచ్చు మరియు నిర్వహించవచ్చు అనే దానిలో ఒక అద్భుతమైన మెరుగుదలను సూచిస్తుంది. అత్యాధునిక ఇమేజింగ్ పరికరాలు, ఈఎంఎస్, హాస్పిటల్ బృందాల మధ్య రియల్-టైమ్ కమ్యూనికేషన్, ఉత్తమ ప్రపంచ పద్ధతులతో సమలేఖనం చేయబడిన, స్థిరపడిన చికిత్సా ప్రోటోకాల్లను కలపడం ద్వారా, అపోలో హాస్పిటల్స్లోని రోగులు ఇప్పుడు ఏకీకృత సంరక్షణ అనుభవాన్ని పొందుతున్నారు, ఇది తక్కువ సమస్యలతో కోలుకునే అవకాశాలను పెంచుతుంది. కార్డియోవాస్కులర్, హార్ట్, స్ట్రోక్ కేర్లో ప్రపంచ సాధికార సంస్థ అయిన అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ద్వారా సమగ్ర స్ట్రోక్ సెంటర్ ధృవీకరణ పొందటం అనేది ప్రపంచవ్యాప్తంగా స్ట్రోక్ కేర్కు అత్యున్నత ప్రమాణం. ఆసుపత్రులు కఠినమైన ప్రమాణాలను అనుసరించిన మీదట మాత్రమే ఈ ధృవీకరణ అందిస్తారు అపోలో హాస్పిటల్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, ఈ అవసరాలలో ప్రతిదాన్ని తీర్చింది లేదా అధిగమించింది, భారతదేశంలో స్ట్రోక్ కేర్ కోసం అత్యుత్తమ ప్రమాణాన్ని నెలకొల్పింది. వీటిలో ....స్ట్రోక్ రోగులు ఆసుపత్రికి చేరుకోవడానికి ముందే వారిని త్వరగా గుర్తించేలా చేసే అత్యంత సమర్థవంతమైన స్ట్రోక్-అలర్ట్ వ్యవస్థతో ఇంటిగ్రేటెడ్ ఎమర్జెన్సీ మరియు స్ట్రోక్ మార్గాలు. ఇందులో అత్యవసర వైద్య సేవలు (EMS), క్రమబద్ధీకరించబడిన ట్రయాజ్ ప్రక్రియ, తగిన సమయంలో క్లాట్-బస్టింగ్ ఔషధాల తక్షణ నిర్వహణ మధ్య సమన్వయం ఉన్నాయి. స్ట్రోక్ రకం, తీవ్రతను ఖచ్చితంగా నిర్ధారించడానికి సిటి స్కాన్లు, ఎంఆర్ఐ లు మరియు ఇతర ప్రత్యేక న్యూరోఇమేజింగ్ వంటి సామర్థ్యాల 24/7 లభ్యత, లక్ష్య జోక్యాలను అనుమతిస్తుంది. అధునాతన ఇమేజింగ్ ఏ సమయంలోనైనా ఎండోవాస్కులర్ థ్రోంబెక్టమీ (కాథెటర్ ద్వారా క్లాట్లను తొలగించడం) వంటి అధునాతన స్ట్రోక్ చికిత్సల కోసం ఇంటర్వెన్షనల్ న్యూరాలజీ సేవల 24/7 లభ్యత, రోగి ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. క్రిటికల్ కేర్, స్ట్రోక్ నిర్వహణలో నిపుణులతో కూడిన ప్రత్యేక న్యూరో- ఇంటెన్సివ్ కేర్ యూనిట్, కొనసాగుతున్న రోగి పరిశీలన, స్థిరీకరణ మరియు కోలుకోవడానికి అవసరం.ఏ వైద్య సిబ్బందికి శిక్షణతో పాటు స్ట్రోక్ కేర్లో నిరంతర పరిశోధన, విద్య మరియు రోగి అవగాహన కార్యక్రమాలు అత్యున్నత నిర్వహించడానికి తోడ్పడతాయి. ప్రమాణాల సాధనను భారతదేశంలో వైద్య పురోగతి పరంగా అపోలో హాస్పిటల్స్ నిరంతరం ముందంజలో ఉంది. ముఖ్యంగా, హైదరాబాద్లోని అపోలో హాస్పిటల్స్, 2006లో స్ట్రోక్ నిర్వహణ కోసం యునైటెడ్ స్టేట్స్ వెలుపల వ్యాధి-నిర్దిష్ట ధృవీకరణ పొందిన మొట్టమొదటి ఆసుపత్రిగా గుర్తింపు పొందింది . ఈ శ్రేష్ఠత వారసత్వం భారతదేశంలో పెరుగుతున్న స్ట్రోక్ భారాన్ని ఎదుర్కోవడానికి వినూత్న సాంకేతికతలు, బహుళ విభాగ బృంద కృషి, పరిశోధన-ఆధారిత పద్ధతులను ఉపయోగించుకునే అధునాతన కార్యక్రమాలకు పునాది వేసింది.

# భారత రాజ్యాంగం యొక్క విలువలను ప్రతి ఒక్కరు నిలబెట్టాలి






**-కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి**

**-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**బాలానగర్, మార్చి 24 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్క కార్యకర్త తనవంతు కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టి అగ్ర నేత లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మన రాష్ట్రంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో డివిజన్ వారిగా చేపట్టే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అనే కార్యక్రమం గురించి సోమవారం బాలానగర్ లోని సామ్రాట్ హెూటల్ లో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం తరపున కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు రాహుల్ గాంధీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అనేది సమానత్వం, న్యాయం, భారత రాజ్యాంగం యొక్క విలువలను నిలబెట్టడానికి అని రాజ్యాంగ సూత్రాలను బలోపేతం చేయడానికి మనం కలిసి పని చేయాలి అని తెలిపారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టి తరపున నాయకులు, కార్యకర్తలు డివిజన్ల వారిగా ప్రచారం చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జిల్లా లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు, మాజీ ఎమ్మెల్యే లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, డివిజన్ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# రాజ్యాధికారం వైపు యాదవులు ఉద్యమించాలి

**-అఖిల భారత యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, మార్చి 24 (ప్రజా జ్యోతి) :**

యాదవులు రాజ్యాధికారం వైపు ఉద్యమించాలని, విద్య, ఉదోగ్య, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని అఖిల భారత యాదవ సేవా వ్యవస్థాపక అధ్యక్షుడు, బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ప్రతి గ్రామంలో యాదవులకు 100 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. కోయిల్కొండ మండలం కొత్లాబాద్ గ్రామంలో యాదవుల కులదైవమైన శ్రీశ్రీ మల్లన్న స్వామి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో నీతి నిజాయితీకి మారుపేరు అయిన జాతి యాదవ్ జాతి, యాదవులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. యాదవ జాతిని అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకోవడం జరుగుతుందన్నారు. యాదవుల అభివృద్ధి కొరకు పాటుపడటం లేదని, రాజ్యాధికారం కొరకు యాదవుల ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారంగా అవకాశం కల్పించాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. అర్థ సంచార జాతులుగా ఉన్నటువంటి యాదవులకు పిల్లలకు గతంలో ఉన్నటువంటి ఎస్.ఎన్.టీ(సెమీ నోమడిక్ ట్రైబ్స్) అర్థసంచర జాతుల రిజర్వేషన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దాదాపుగా రాష్ట్రంలో 10 వేలకు పైగా గొర్రెల కాపరుల సంఘాలు ఏర్పాటు చేసుకోనీ ప్రత్యక్షంగా రాష్ట్రంలో 10 లక్షల యాదవ్ కుటుంబాలు గొర్రెల పెంపక మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. గొర్రెలకు ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక గొర్రెలు రోగాల బారినబడి చనిపోయి యాదవ కుటుంబాలకు ఆర్థికంగా నష్టం చేకూరడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంబడే 100 శాతం ఇన్సూరెన్స్ ని ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గొర్లకు మేత లేకపోవడం వల్ల వివిధ ప్రాంతాలకు వలసలుగా వెళ్లడం జరుగుతుందన్నారు. వలసల నివారణ చర్యల్లో భాగంగా ప్రతి గ్రామంలో యాదవ కుటుంబాలకు వంద ఎకరాలను ప్రభుత్వ భూములను కేటాయించి అక్కడే షెడ్లను నిర్మాణం ఏర్పాటుచేసి గొర్లకు గడ్డి నీరు కల్పించాలన్నారు. ఉత్పత్తి చేసిన గొర్లను విక్రయించుకోవడానికి ప్రభుత్వమే నేరుగా మార్కెట్ యార్డుల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. దళారుల బారి నుంచి యాదవ కుటుంబాలను కాపాడాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల ఎక్స్ గ్రెషియాను ప్రకటించాలన్నారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో రాష్ట్ర రాజధాని నడిబొడ్డులో లక్ష మంది యాదవులతో బహిరంగ సభను ఏర్పాటు చేసి యాదవులకు జరిగిన అన్యాయం పైన ఉద్యమిస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి యాదవుడు సమస్యలను పరిష్కరించుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువసేన అధ్యక్షులు బోయిన్ మహేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు అంకం గోపాల్ యాదవ్, గోల్కొండ మండల అధ్యక్షులు సంగినేనిపల్లి భీమన్న యాదవ్, అంకెల చిన్నప్ప యాదవ్, ఆశ్చర్య పూర్ ఆంజనేయులు యాదవ్, కోత్లబడ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ బాబు యాదవ్, ఏజీ మల్లేష్ యాదవ్, కృష్ణ యాదవ్, రాహుల్ యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రవీందర్ యాదవ్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి యాదవులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

**- గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల మార్చి 24(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 75వ సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గత రెండు సంవత్సరాల నుండి ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని వారికి మంచినీటి సౌకర్యం కరెంటు సౌకర్యం మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్ల పట్టాలు ఇప్పించాలని సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వారి నివాసంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్ల పట్టాలు అందజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగయ్య ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభు లింగం, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఎన్ఎఫ్ఐ డబ్బు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఆవిష్కరించిన 'సెంచురీ మ్యాట్రెస్'



**హైదరాబాద్, మార్చి 24 (ప్రజా జ్యోతి) :**

35 ఏళ్లకు పైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్న భారత దేశపు స్లీప్ స్పెషలిస్ట్, సెంచరీ మ్యాట్రెస్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మంగళం రోడ్‌లో అత్యాధునిక ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించిందని సెంచరీ మ్యాట్రెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త స్టోర్‌ను సెంచరీ మ్యాట్రెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలాని, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్, ఫౌండేషన్ చైర్మన్ ప్రణీత్ పెనుమడు, టిటిడి ఎంపి కో-ఆప్-బ్యాంక్ అధ్యక్షుడు ఆర్.కిషోర్ కుమార్ తదితరులు ప్రారంభించారు. ఈ స్టోర్ సాంకేతికత యొక్క విలక్షణమైన కలయిక, నిపుణుల మార్గదర్శకత్వంతో సమగ్ర అనుభవాన్ని అందిస్తుందన్నారు. కస్టమర్‌లు వారి అవసరాలకు అనుగుణంగా పరిపూర్ణమైన మ్యాట్రెస్‌ను పొందడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు.

# కాంగ్రెస్ పాలన ప్రజా నిర్బంధ పాలన

**– ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**




**చేవెళ్ల మార్చి 24(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పాలన ప్రజా నిర్బంధ పాలన అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టును సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు 18000 ఫిక్స్ వేతనం ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం వారి హామీని తుంగలో తొక్కి గాలికి వదిలేశారని అన్నారు. కాబట్టి ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారానికై కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం ఉద్యమాలను అణచి వేయాలని చూడడం సరైంది కాదన్నారు. పోలీసు అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఎంత అరెస్టులు చేస్తే ఉద్యమాలు అంత ఉవ్వెత్తున ఎగిసిపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందస్తు పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు పావని, చేవెళ్ల సబ్ సెంటర్ అధ్యక్షురాలు మంజుల, సైదమ్మ, కవిత, అలివేలు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 69 దరఖాస్తులు





**సంగారెడ్డి , మార్చ్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 69 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. రెవెన్యూ శాఖ 25 , పౌరసరఫరాల శాఖ 02,సర్వే ల్యాండ్ 3, పంచాయతీ పి టి విభాగం 7, పంచాయతీరాజ్ 4,డి.ఆర్.డి.ఓ 3,మున్సిపల్ 10, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 3, పశు వైద్య శాఖ 2, వైద్య ఆరోగ్యశాఖ 3, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, ఆర్.డి.ఓ లు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను ప్రారంభించిన కలెక్టర్



**సంగారెడ్డి , మార్చ్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

వాసవి స్వచ్ఛంద సంస్థ ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను ప్రారంభించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.దవేసవిలో సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీకి అందజేసిన ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ప్రారంభించారు. వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఎండాకాలంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపాలిటీకి ట్యాంకర్ ను ద్వారా ప్రతిరోజు మంచినీటి సరఫరా వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలిపారు. చలికాలంలో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు చలి నుండి కాపాడడం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాసవి స్వచ్ఛంద సంస్థ జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోపాజి అనంత కిషన్, మున్సిపల్ కమిషనర్ ఎస్ సి వి కె చవాన్, వాసవి స్వచ్ఛంద సంస్థ, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2 నుండి 4 వరకు ధర్మాపూర్ లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు





**–శ్రీ కాలభైరవ ధ్వజస్తంభ యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవము**

**–ప్రతిరోజు గురువర్యుల అమృత వచనాలు**

**–అందరూ ఆహ్వానితులే**

**–కోటిలింగాల విగ్రహ ప్రతిష్టాపకులు ఎస్కే పాటిల్**

**సంగారెడ్డి , మార్చ్ 24, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి జిల్లాలోని రాయికోడు మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో ఏప్రిల్ 2 నుంచి నాలుగు వరకు అనేక ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కోటిలింగాల ప్రతిష్టాపకులు ఎస్ కే బాటిల్ తెలిపారు . సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని తులసి రెసిడెన్సి అపార్ట్మెంట్స్ లో గల ప్రసాది మధు శేఖర్ ఇంట్లో ఎస్ కే పాటిల్ , వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను, కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్కే పాటిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే మనను ధర్మం కాపాడుతుందని అందుకే ధర్మం వైపు అందరూ అడుగు వేయాలనే సూచించారు. ఈ కార్యక్రమానికి పూజ్యులు శ్రీ 108 సోమలింగ శివాచార్య స్వామి, శ్రీ 108 వైరాగ్య శిఖామని అవధూతగిరి మహారాజ్, శ్రీ 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి, శ్రీ కాశీనాథ్ బాబా, శ్రీ బసవలింగ అవధూతగిరి మహారాజ్ , శ్రీ దేవగిరి మహారాజ్, శ్రీ చిన్న చిన్న మల్లికార్జున స్వామి, శ్రీ డాక్టర్ రాచయ్య స్వామి వారాలతో ప్రవచనాల కార్యక్రమం ఉంటుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గోపూజ, ఆగ్రోదకం, మృతం గ్రహణము , ధ్వజారోహణము, ఆలయ ప్రవేశము, అఖండ దీపారాధనము, మహాగణపతి ఆరాధనము, రక్షబంధన, స్వస్తి శివ పుణ్యాహ వాచనము, నాంది సమారాధన, పంచాచార్య పూజ, పంచగవ్య ప్రాశనము , అష్టదిక్పాలక, నవగ్రహ, అంకురార్పణ, సర్వతో భాద్ర మండప, ప్రధాన కలిసి ఆరాధనము తదిత పూజలు జరుగుతాయని అలాగే బోనాల కార్యక్రమం, యంత్ర విగ్రహ స్థాపన ప్రతిష్టాపన, మహా మంగళ హారతి, గురువర్యుల అమృత ఆశీర్వచనములు, తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అందరూ ఆహ్వానితులే కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అయినా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ మన శేఖర్, శశికళ, అశోక్ రాజ్, శోభ, భరతప్ప, చంద్రకళ, అడివయ్య స్వామి , ఎం.అశోక్ బాబు, రాజు పటేల్, అమర్నాథ్, శివరాజు పాటిల్, కరుణ, గీత, లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగులో ఉత్పాదకతను పెంచుకోవాలి



- ఉద్యాన పట్టు పరిశ్రమ వ్యవసాయ అధికారులు
- విజ్ఞాన యాత్రలో పాల్గొన్న మోడల్ విలేజ్ రైతులు

**యాచారం, మార్చి 24 (ప్రజాజ్యోతి):**

కూరగాయల, ఆకుకూరలసాగుతో పాటు పండ్లతోటల పెంపకంలో రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన మెలకువలు పాటిస్తే సాగులో ఉత్పాదకతను పెంచుకోవచ్చని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతోటల సాగులో భాగంగా మండల పరిధిలోని మోడల్ విలేజ్ గ్రామాల ద్వారా ఎంపికైన గడ్డ మల్లయ్యగుడ, చౌదర్పల్లి, గున్గల్ గ్రామాలకు చెందిన పలువురు రైతులు సోమవారం ఉద్యాన, పట్టు పరిశ్రమ, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో తలకొండపల్లి మండలంలోని కోరింతకుంట, ఫారుక్ నగర్ మండలంలోని విట్యాలలో విజ్ఞాన యాత్రకు బయలుదేరారు. అక్కడి రైతులు సాగు చేసే పంటలను నేరుగా రైతులు




అధికారులతో కలిసి వీక్షించారు. అనంతరం రైతులతో అధికారులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. లాభసాటి ఆదునిక వ్యవసాయ పద్ధతుల వల్ల రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. రసాయనిక పంటలకు బదులుగా సేంద్రియ పంటలు పండించడం వల్ల పంటల సాగులో నాణ్యత ఉత్పత్తిని పెంచుకోవచ్చని తద్వారా సాగులో ఉత్పన్నమయ్యే ఇబ్బందుల్ని నివారించవచ్చని సూచించారు. అధికారుల సూచనల మేరకు రైతులు కూరగాయల, ఆకుకూరల, పండ్ల తోటలు సాగు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఓ నవీన, ఎడియస్ నాగరత్నం, ఏడిహెచ్ అరుణ, హెచ్ఓ మహేశ్వరం, హెచ్ఓ సర్దార్ నగర్, అధికారులు సౌమ్య, హిమ బిందు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి పంటకు సాగునీరు సమృద్ధిగా అందుతుంది



-కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి24**

సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కోల్చారం మండలం వరి తుంగల గ్రామం, కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామాలలో రైతులు పండించిన వరి పంట పొలాలను కలెక్టర్ పరిశీలించారు. దేవులపల్లి గ్రామం జంగం రమేష్ రెండు ఎకరాల వరి పంటను, వరి తుంగల గ్రామం ముత్యం గారి నరసింహులు 03 ఎకరాల వరి పంటను కలెక్టర్ పరిశీలించారు రైతులతో మాట్లాడుతూ పంట కోతకు వచ్చేందుకు పట్టేకాలం, సాగునీరు పొదుపుగా వాడే పద్ధతి, వరి పంటకు ఇంకా ఎన్ని తడుల అవసరం, గత సంవత్సరం వరి



పంట సాగు వివరాలు, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 02 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందుతుందన్నారు వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు చూసిన అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గంగమ్మ తల్లి జాతర

-పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి)**

మెదక్ మండలం కొంటూరు చెరువు వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి జాతరలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని గంగమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి అమ్మవారికి ఓడిబియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, నాయకులు కిష్టయ్య, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఏప్రిల్ 13 న తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం

-తెలంగాణ నలుమూలల నుంచి తరలి రండి...పోస్టర్ ఆవిష్కరణ



**కూకట్ పల్లి, మార్చి 24 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏప్రిల్ 13 న ఉదయం 10 గం. ల నుంచి నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్ ను టి యు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, స్టేట్ జెనరల్ సెక్రటరీ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి, కోశాధికారి చర్చల చంద్రన్న ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, మహిళా ఉద్యమకారుల వేదిక కోతి మాధవి, విద్యార్ధి ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు కంచర్ల భద్రి, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్, ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డోలక్ యాదగిరి, వేముల యాదగిరి, మార్వాడి సుదర్శన్, బోగే పద్మ పి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ లు సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మద్దతుతో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్, తెలంగాణ సోషల్ మీడియా ఫోరమ్, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలంగాణ కేబుల్ ఛానల్ రిపోర్టర్స్ అసోసియేషన్, డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్(3/2023) తదితర సంఘాల భాగస్వామ్యం తో జర్నలిస్ట్ సమ్మేళనం కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుందని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్ట్ లు పాల్గొని ఈ సమ్మేళనం విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మెదక్ ఎంపీ జన్మదిన వేడుకలు








**సంగారెడ్డి మార్చి 24 ప్రజాజ్యోతి**

మెదక్ ఎంపీ మాదవనేని రఘునందన్ రావు గారి జన్మదిన వేడుకలు ఆదివారం సంగారెడ్డిలో బారీ ఎత్తున నిర్వహించారుదమెదక ఎంపికి భారీ గజమాల వేసి శాలువాలు కప్పి కేక్ తినబెట్టిన కార్యకర్తలు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారు తన పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ లకు అసెంబ్లీకి ఒకటి చొప్పున అంబులెన్స్ లు తన సొంత నిధులతో అందజేశారు. ప్రజల ఆసుపత్రికి వెళ్లామంటే ఉన్న ఒక్క అంబులెన్స్ ఇతర వారు తీసుకెళ్తున్నారని మెరుగైన వైద్యం అందాలంటే తన పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ చొప్పున ఎంపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి రెడ్డి అనంతరావు కులకర్ణి కొండాపురం జగన్ దేశ్ పాండే రాములు రవి నవీన్ చందాపురం దేవేందర్ పవన్ ముదిరాజ్ బిజెపి కార్యకర్తలు అభిమానులు పొల్గొన్నారు

## వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం

-ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే యం పద్మదేవేందర్ రెడ్డి



మెదక్ పాపన్నపేట ( ప్రజాజ్యోతి)

పాపన్నపేట మండలం తమ్మాయిపల్లి గ్రామంలో సోమవారం అంగరంగ వైభవంగా నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి , కళ్యాణ మహోత్సవానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ లావణ్య రెడ్డి , మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు తాడేపు సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ ఛైర్మెన్ బాలగౌడ్ , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి రెడ్డి, మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ ఎంపీపీ దుర్గయ్య,తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ లింగారెడ్డి, మల్లేశం, గ్రామ అధ్యక్షులు సుభాష్ రెడ్డి, నాయకులు అనిల్ రెడ్డి, శ్రీశైలం, సాయిలు, మనోహర్, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శిగా వైద్య ప్రభాకర శర్మ

మెదక్ (ప్రజాజ్యోతి )మార్చి 24,



తెలంగాణ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య రాష్ట్ర ఎన్నికలుభువనగిరి జిల్లా స్వర్ణ గిరి దేవాలయంలో ఆదివారం నిర్వహించారు.ఈ ఎన్నికలు రాష్ట్ర బ్రాహ్మణ సంఘం చెర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ , దర్శనం శర్మ , జోషి గోపాల శర్మ ,ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి దేశపతి రాజశేఖర శర్మ నిర్వహణలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రం లోని ఉమ్మడి పది జిల్లాల నుండి ఓటు కలిగిన బ్రాహ్మణ మహిళలు బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. రాష్ట్ర అధ్యక్ష పదవి డాక్టర్ మోతుకురు రమేశ్వర రావు , కోశాధికారిగా డాక్టర్ సముద్రాల విజయ సారధి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అయితే ప్రధాన కార్యదర్శి పదవి కోసం రాష్ట్ర చరిత్రలోనే ప్రప్రథమంగా ముగ్గురు పోటీ పడ్డారు.ఇప్పటివరకు బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి అక్కడ నిర్వహించిన ఎన్నికలు సువర్ణ అక్షరాలతో లికించబడిన రోజన్నారు.ఈ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామారావు దేశ్పాండే కు 99 ఓట్లు రాగా ఖమ్మం జిల్లా కు సంభందించిన ఆదిత్య సరస్వతి కి 7 ఓట్లు రాగా మెదక్ పట్టణానికి చెందిన వైద్య ప్రభాకర శర్మ కు 198 ఓట్లు వచ్చాయి.దీంతో వైద్య ప్రభాకర శర్మ 98 ఓట్ల బారి మెజార్టీ అధిక్యంతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి దేశపతి రాజశేఖర శర్మ ప్రకటించారు.ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులు శలాక రాజన్న, మెదక్ డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట లింగమూర్తి శర్మ , ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశినాథ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు దేశాయిపేట నాగరాజు శర్మ , జిల్లా కోశాధికారి హరికృష్ణ, పట్టణ కార్యదర్శి రాయరావు నర్సింగరావు,శ్రీవాంఢ్ల శ్రీనివాస్ ,వేద వ్యాస్, సందీప్, అజయ్ తేజ,మాణిక్య రావు ,అశోక్ రావు ,సురేష్ రావు,సుదర్శన్ రావు ,శ్రీనివాస్ రావు, మధుకర్,సంజాయ్,గిరిధర్,మహిళ సభ్యురాలు దేశాయిపేట నర్మద,దేశాయిపేటరేఖ,ప్రబోధిని,మంజులత,అరుణ,స్వర్ణక్క,పద్మక్క ,విజయ,మంజు,వీణ తదితరులు పాల్గొన్నారు..

# దేశ చరిత్ర లో మెదక్ వైద్య కళాశాల నిలిచి పోతుంది





-ఆహార నాడీవ్యవస్థల సమన్వయ ఆరోగ్య పరిరక్షణ పై చర్చ

-ప్రిన్సిపాల్ ప్రొపెసర్ డాక్టర్ రవీందర్

మెదక్ (ప్రజాజ్యోతి)

మెదక్ వైద్య కళాశాల ప్రారంభించిన ఆరు నెలల లోపు ఇటు వంటి అకాడమిక్ ప్రోగ్రాం జరగడం భారతదేశ వైద్య కళాశాల చరిత్ర లో నిలిచిపోతుందని ప్రిన్సిపాల్ ప్రొపెసర్ డాక్టర్ రవీందర్ తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో పిల్లి కోటల్ వైద్య కళాశాల నందు ఆహార నాడీవ్యవస్థల సమన్వయ ఆరోగ్య పరిరక్షణ చదువుల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆరోగ్య సంరక్షణలో నిరంతర వృత్తి విద్య యొక్క ప్రాముఖ్యత (సీపీడీ) చదువుల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూమెదక్ వైద్యశాలలో(శరీర ధర్మశాస్త్ర విభాగ) ఆచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ ఆలూరి శాంతకు మారి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉండ్రజవరపు సుమంత్ పర్యవేక్షణలో మెదక్ వైద్య కళాశాలలో "ఆహార నాడీవ్యవస్థల సమన్వయ ఆరోగ్య పరిరక్షణ" "జీర్ణవ్యవస్థ మరియు కేంద్ర నాడీ గట్ మెదడు కనెక్షన్ యొక్క ఉద్దేశం సంబంధిత విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. చదువుల మహోత్సవ వేడుకలు: 50 మంది వైద్య విద్యార్థులకు చిత్రపట ప్రదర్శన పోటీ (పోస్టర్ ప్రెజెంటేషన్ కాంపిటీషన్) 12 గ్రూప్ కాంపిటేషన్, విద్యార్ధిలకు మెడల్ బహూకరణ, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ బహూకరణ చేశామన్నారు, వైద్య విద్యార్థుల యాంకరింగ్, పాటలతో వైద్య కళాశాల ఆవరణ పరిఢవిల్లినది అని చెప్పారు.వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ నీలి జయ, మెడికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్ బిపేట వారి సబ్జెక్టులో గెస్ట్ స్పీకర్ గా అద్భుతంగా వివరించడం జరిగిందని తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.అనిత,శరీర ధర్మశాస్త్ర విభాగ అధిపతి, వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్,వికా రాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రొఫెసర్ డాక్టర్ డి.ఎస్.మూర్తి, మైక్రోబయాలజీ విభాగం, వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్, శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి వారి సబ్జెక్టులో విషయాలను వివరించడం జరిగింద న్నారు..పోస్టర్ ప్రెజెంటేషన్ కాంపిటీషన్ మొదటి బహుమతి గ్రహీత మొదటి సంవత్సర విద్యార్థి తౌఫిక్ ఉమర్ సైంటిఫిక్ వర్క్ షాప్ ఆరోగ్య పరిరక్షణ కై ఆహార పదార్థాల వినియోగం చేసి చూపించడం ఒక మైలురాయి. నిలిచింది అన్నారు.ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవలసిన పోషకాహారం గురించి చక్కటి అవగాహన కల్పించేందుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, కేరళ తదితర రాష్ట్రాల నుంచి 240 వైద్యులు, 50 మొదటి సంవత్సర ఎంబీబీఎస్ స్టూడెంట్స్ పాల్గొనడం విశేషమన్నారు.



# శ్రీ భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు

-నేడు ఆలయంలో వద్ద కొబ్బరికాయల వేలం పాట

-నిబంధనలకు లోబడి వేలంపాటలో పాల్గొనాలి

-దేవాలయ శాఖ ఈఓ శేఖర్ గౌడ్

తాండూరు మార్చి 24ప్రజా జ్యోతి :-

ఈనెల 30 ఉగాది పండుగ నుండి ప్రారంభం కానున్న తాండూరు శ్రీ భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రోజు ఆలయం వద్ద టెంకాయల విక్రయానికి వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, దేవదాయ శాఖ ఈఓ శేఖర్ గౌడ్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ అధికారి(ఈఓ )శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి యేడాది నిర్వహించే శ్రీ బావిగీభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో కొబ్బరికాయలు విక్రయించేందుకు వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు .జాతర ఉత్సవాలు ముగిసే వరకు కొబ్బరికాయలను విక్రయించేందుకు ఆసక్తిగల వ్యక్తులు బుధవారం ఉదయం 11 గంటలకు దేవదాయ శాఖ అనుమతితో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాల్సిందిగా కోరారు ఇట్టి వేలంపాటలో పాల్గొనాలని నిర్ణయించుకున్న వ్యాపారులు వేలంపాట ప్రారంభానికి ముందు రూ. 5వేల రూపాయలు చెల్లించి పాల్గొనాలని కోరారు . వేలం పాటలో అత్యధికంగా పాడి వేలంలో కొబ్బరికాయల విక్రయాన్ని దక్కించుకున్న వారు అంతే మొత్తంలో 50శాతం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. మిగతా 50శాతం డబ్బులు చెల్లింపునాకు ఏడు రోజుల గుడువు ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి వేలం పాటను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.



# అంగన్వాడీ సెంటర్ లోని దిమ్మె కూలి నాలుగేళ్ల బాలుడు మృతి

పరిగి, మార్చి 24 (ప్రజాజ్యోతి):

అంగన్వాడీ సెంటర్ లో చదువుకునేందుకు వెళ్లిన నాలుగేళ్ల బాలుడు పై అంగన్వాడీ ఆవరణలో వున్న దిమ్మె మీద పడి మృతిచెందాడు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన విస్లావత్ లక్షణ్ కోమల్ దంపతుల కుమారుడైన విస్లావత్ సాయి (4) అంగన్వాడీ సెంటర్ కు చదువుకునేందుకు వెళ్ళేవాడు. యథావిధిగా సోమవారం ఉదయం అంగన్వాడీ సెంటర్ కు వెళ్ళాగా ఆవరణలో వున్న ఉపాధి హామీ కూలీల సమాచార దిమ్మె కూలి సాయి మీద పడడంతో బాలుడికి తీవ్ర గాయాలు అవ్వడంతో సమాచారము అందుకున్న తల్లిదండ్రులు బాలుడిని వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకుని వచ్చారు. వైద్యులు బాలుడిని పరిశీలించి ఆసుపత్రి కి చేరుకొనే లోపే బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. అభం శుభం తెలియని



పసివాడి మరణించడంతో తలిదండ్రులు బాధతో గుండెలు బాదు కున్నారు. అంగన్వాడీ సెంటర్ వున్న ఉపాధి హామీ కూలిల సమాచార దిమ్మె ప్రమాదకరంగా ఉందని కొంతకాలంగా గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి అప్పటి సర్పంచి దృష్టికి తీసుకు వచ్చిన పట్టించుకోలేదని పలువురు వఆవేదన వ్యక్తం చేశారు

# ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోతున్న పసిపిల్లల ప్రాణాలు





– మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, మార్చి 24 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా కులక్చర్ల మండలం అల్లాపూర్ తండాకు చెందిన విస్లావత్ లక్ష్మణ్, కోమల్ దంపతుల కుమారుడు సాయి (4) సోమవారం అంగన్వాడి భవనంకు ఉన్న శిలాఫలకం కూలి మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పరిగి ప్రభుత్వాసుపత్రికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాజీ శాసన సభ్యులు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వలన నిండు ప్రాణం పోయిందని, ఈ సంఘటనపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడవద్దని అన్నారు. మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో పరిగి మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి





– ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి మార్చ్ 24(ప్రజా జ్యోతి):

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 116 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్, భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్( రెవిన్యూ,) (స్తానిక సంస్థలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, సెక్షన్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అంజిరెడ్డి విజయోత్సవ ర్యాలీ



సంగారెడ్డి మార్చి 24 ప్రజాజ్యోతి

ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచిన సందర్భంగా నేడు సంగారెడ్డి ఫాత బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి విజయోత్సవ ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం సంగారెడ్డి చౌరస్తాలో గల పీఎస్ఆర్ గార్డెన్ వరకు ఘనంగా విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే పట్టణ అధ్యక్షుడు ద్వారక రవి పవన్ ముదిరాజ్ పుల్కల్ మండల ఉపాద్యాక్షులు నవీన్ చందాపురం దేవేందర్ పట్టభద్రులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ భవిత కేంద్రమునకు విద్యుత్ వెలుగులు








మెదక్ (ప్రజాజ్యోతి)

గౌరవ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ శ్రీమతి పి.లక్ష్మి శారద ఆదేశాల మేరకు ,గౌరవ జిల్లా సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ సి హెచ్.జితేందర్ మెదక్ లోని భవిత కేంద్రం ను సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఆ సమయంలో భవిత కేంద్రం నందు పాత బకాయిలు చెల్లించనందున భవిత కేంద్రమునకు విద్యుత్ కనెక్షన్ గతంలో తీసివేయబడింది. ఈ విషయం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ గారికి విన్నవించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మెదక్ చొరవతో భవిత కేంద్రమునకు విద్యుత్ కనెక్షన్ తిరిగి ఇవ్వడం జరిగింది. అందువల్ల భవిత కేంద్రం తరపున జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రైవేటు ప్లాట్లలో సిసి రోడ్డు నిర్మాణం

**-ప్రజావాణిలో ఫిర్యాదు**

**తాండూర్ మార్చి 24 ప్రజా జ్యోతి:-**



వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ శివారులోని కోకట్ రెవెన్యూ భూమి 27,29,31 సర్వే నంబర్లలోని వ్యవసాయ పొలాలలో చేపట్టిన అక్రమ వెంచర్లలో ప్రభుత్వ ధనం రూ 60 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేశారంటూ సాయిపూర్ కు చెందిన శ్రీశైలం అనే వ్యక్తి సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 27, 29, 31 లో వ్యవసాయ పొలంలో చేపట్టిన అక్రమ లేఔట్లు (ప్లాట్ల )లో ఎన్ ఆర్ ఇజిఎస్ నిధుల ద్వారా సిసి రోడ్డు నిర్మిస్తున్నారంటూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇటీ రోడ్డు నిర్మాణంపై పూర్తి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేడు ముస్లింలకు ఇఫ్తార్ విందు

**-స్వయంగా వీడియో ద్వారా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే**

**తాండూర్ మార్చి 24 ప్రజాజ్యోతి:-**



ముస్లింలు అత్యంత పవిత్రంగ జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈ మాసాంతరం ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లింలందరికీ తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తాండూరు పట్టణ శివారులోని క్లాసిక్ గార్డెన్స్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని వీడియో రికార్డింగ్ ద్వారా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ప్రతి ఏటా అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా నియోజకవర్గంలోని అందరికీ కూడ సోదర భావంతో భావించి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశానని చెప్పారు. ఇట్టి ఆహ్వానంతో ముస్లిం సోదరులతో పాటు నియోజక వర్గంలోని మాజీ మున్సిపల్ చైర్మన్లు , వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు,వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు ,ఉపసర్పంచులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులు అందరు హాజరుకావాలని కోరారు.ద

## ఈనెల 26న గుర్తు తెలియని వాహనాల వేలం

**- జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 24(ప్రజా జ్యోతి):**



ఈ నెల 26వ తేదీన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి) లో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం వేయడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. జిల్లా లోని పోలీస్ స్టేషన్ల పరిధిలలో వదిలివేయబడిన గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించి డిటిసి లో డంప్ చేయడం జరిగింది. ఇట్టి వాహనాలను ఈ నెల 26 వ తేదీన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం(డిటిసి)లో బహిరంగ వేలం వెయ్యడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీ కి దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్ (ఫేస్బుక్,వాట్సప్) మీడియాలో కూడా అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలియజేశారు.

# శ్రీ బాలాజీ నర్సింగ్ హెూమ్ లో అరుదైన శాస్త్ర చికిత్స



**-వివరాలు వెల్లడించిన డాక్టర్ సంపత్ కుమార్**

**తాండూర్ మార్చి 24 ప్రజా జ్యోతి:-**

వికారాబాద్ జిల్లా యాలాల మండలం దేవనూరు గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం దుబ్బ తాండకు చెందిన పిట్లీ బాయ్ అనే గిరిజన మహిళ కొన్ని సంవత్సరాల నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. సోమవారం రోజు తాండూర్ పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హెూమ్ లో వైద్య పరీక్షలు చేయించుకున్న పిట్లీ బాయ్ కి బాధ తీవ్రతను భరించలేక వైద్యుల సూచనల మేరకు ఆపరేషన్ చేసుకునేందుకు కుటుంబ సభ్యులు కోరడంతో కిడ్నీ నీ తొలగించేందుకు డాక్టర్ల బృందం ప్రత్యేకంగా శ్రమించిందని వైద్యులు వెల్లడించారు . ఇట్టి ఆపరేషన్ లో డాక్టర్ రణధీర్ ఆరోలోజిస్ట్, డాక్టర్ అసిస్ అనస్తీసియా, డాక్టర్ అగాడ, డాక్టర్ నాగ దివ్య, మహబూబ్ యూరాలజిస్ట్ వైద్య



బృందం కొన్ని గంటలపాటు శ్రమించి ఈ అరుదైన శాస్త్ర చికిత్సను చేసి విజయవంతంగా కిడ్నీ ని తొలగించారని శ్రీ బాలాజీ నర్సింగ్ హెూమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ వెల్లడించారు. హైదరాబాద్ నుండి వచ్చిన ప్రత్యేక డాక్టర్ల బృందం చే ఈ శాస్త్రి చికిత్సను విజయవంతంగా పూర్తి చేసామన్నారు. అలాగే గతంలో ఇదే మహిళకు హైదరాబాద్లో నీ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శాస్త్రీ చికిత్స చేయడంలో విఫలమైనట్లు గుర్తు చేశారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షణీయం





**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి**

**-మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు**

**-పాలాభిషేకం చేసిన**

**-సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు**

**బషీరాబాద్ మార్చి 24 ప్రజా జ్యోతి**

ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో బిల్లు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సోమవారంరోజు బషీరాబాద్ మండల దామర్ చెడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మా ర్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్సీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీ సర్పంచ్ నర్సిరెడ్డి మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, కిష్టప్ప,శ్రీశైలం,క్రిష్ణ నర్సింలు, నర్సింలు అంజిలప్ప, ఎర్రబాబు, అంజిలప్ప,ఆశయం విలేకరి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో చేయని ఎస్సీ వర్గీకరణ బిల్లు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. 30 సంవత్సరాల కష్టపడ్డ మందకృష్ణ మాదిగ గారి కల నెరవేరిందని అన్నారు. బీసీలకు కూడా 42% రిజర్వేషన్ అమలు చేయడం జరిగిందని విద్య, ఉద్యోగం, రాజకీయపరంగా ఇప్పుడు అమలు చేసినటువంటి రిజర్వేషన్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదరం రాజనర్సింహ,ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఎస్సీ కాలనీలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్లు వేసుకొని కాలనీలో అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా వర్గీకరణ చేస్తామని చెప్పారు చేసి చూపించారు ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల శివకుమార్ చాన్ షాషా, వడ్డే హనుమంతు అర్జున్ ,ఫయాజ్, సురేష్ గౌడ్, ఫయాజ్ జగదీష్, వడ్ల శామప్ప, మహిళలు, గ్రామ పెద్దలు గ్రామ యువకులు, కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

**-మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కోరుతూ**

**-నేటి చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపు**

**తాండూర్ మార్చి 24 ప్రజా జ్యోతి:-**



గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత తొమ్మిది నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లోకి కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం పనులు చేస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటున్నాయనేది స్వయంగా ముఖ్యమంత్రి తెలియజేసిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు జనవరి నుండి ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామని ప్రకటించిన మాట నేటికీ అమలు కావడం లేదని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు మొత్తం చెల్లించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నేడు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులందరూ సంఘటితంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**-మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి**

మోమిన్ పేట్ మార్చ్ 24 ప్రజా జ్యోతి

ఇటీవల కురిసిన అకాల వర్షాల వడగళ్ల వానకు నష్టపోయిన రైతుల పంట వివరాలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎన్కతల మేక వనం పల్లి తదితర గ్రామాల్లో నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించారు అత్యధికంగా ఉల్లిగడ్డ టమాట మొక్కజొన్నపంట లు చేతికి వచ్చిన పంటలు ఒక్కసారిగా నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పంటలు నష్టపోయిన రైతులు ఎక్కువగా ఉన్నారని అలాగే అధికంగా నష్టపోయార ని మండల పరిధిలోని గ్రామాల్లో అధికారులు పర్యటించి నష్టపోయిన రైతు ల పంటలవివరాలను తమకు రెండు రోజుల్లోనివేదించాలని వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం మీకు



అండగా ఉండి ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోవర్ధన్ వ్యవసాయ శాఖ అధికారి భూపతి జయశంకర్ ఉద్యానవన శాఖ అధికారి అక్షిత రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు పెంటయ్య శ్రీనివాసులు చంద్రిక నాయకులు మల్లేశం యాదవ్ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్. మల్లేశం**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 24 (ప్రజా జ్యోతి):

అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం ద్వారా అర్హులైన ఎస్సి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అందిస్తున్న ఆర్థిక సహాయం కోసం వికారాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం అర్హులైన విద్యార్థులు నేటి నుండి మే 19 వరకు https://telanganaepass.cgg.gov.in వెబ్సైటు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అమెరికా, కెనడా, జర్మని, యు.కె, సింగపూర్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలలో ఉన్నత చదువుల కోసం వెళ్ళే వారికీ షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ రూ. 20.00 లక్షల స్కాలర్ షిప్ ను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే%శీ%దుకు డిగ్రీ (సాంకేతిక, వృత్తి పరమైన కోర్సులలో) ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. GRE, జి ఆర్ ఇ, జి మ్యాట్ లేదా టోఫెల్, ఐ ఈ ఎల్ టి ఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసుకునే వారి కుటుంబ ఆదాయం ఏడాదికి రూ 5.00 లక్షల లోపు ఉండాలి. ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు వన్ వే ఎకనామిక్ విమాన టికెట్ , వీసా చార్జీలు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పైన తెలిపిన వివరాలు అర్హులైన ప్రతి



ఒక్కరు ఉపయోగి0చుకోవాలని. పూర్తి వివరాల కోసం షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్. నెంబరు ఎఫ్10, సామూహిక జిల్లా కార్యాలయాల సముదాయం, వికారాబాద్ నందు సంప్రదించాలని సూచించారు.

## కేసారం గ్రామంలో ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో సాగులో ఉన్న పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలి

**-మంచినీళ్ళ సమస్యలు పరిష్కరించాలిలి**

**-ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి**

**-యూత్ బిల్డింగ్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీలకు ప్రభుత్వం భవనాలు మంజూరు చెయ్యాలి**

మోమిన్ పేట్ మార్చ్ 24( ప్రజా జ్యోతి)

పల్లే దవాఖాన మరమత్తులు చెయ్యాలి రైతులకు దారి ఇవ్వకుండా ఇబ్బందులు పెదుతున్నా హిలాక్ వెంచార్ 9బ్రాంచి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి లిప్రజల సమస్యలు పట్టించుకోవాలని మోమిన్ పేట్ తాసిల్దార్ మనోహార్ చక్రవర్తికి వినతి పత్రం అందజేత సోమవారం నాడు కేసారం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యలతో కూడిన మెమొరాండం గ్రామ యువజన సంఘం నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ బృందం తో కలిసి మండల తహసీల్దార్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తహసీల్దార్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రైతుల భూ సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కారం చెయ్యాలనీ,రైతులు పంటపొలాలకు చెరువు వాగులకు పోకుండా దారులు మూసేసి ఇబ్బందులు పెదుతున్నా హెలక్ వెంచర్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీలకు డబ్బులు ఇవ్వాలనీ పల్లే దవాఖాన మరమత్తులు చెయ్యాలి అలాగే రెగ్యులర్ డాక్టర్ ను



నియమించాలనీ యూత్, కమ్యూనిటీ హాల్ లైబ్రరీలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు యువకులకు అటవస్తులు సమకూర్చాలనీ కరెంటు, వాటర్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామాల్లో అదనపు ట్రాన్స్ ఫార్మర్స్ 3ఏర్పాట్లు చెయ్యాలి. గ్రామం చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడుతున్న వెంచర్లపై చర్యలు తీసుకొని, ప్రభుత్వం భూములు పేదలకు పంచాలన్నారు. ప్రతి వార్డుల్లో, ప్రతి గల్లీలో సీసీ రోడ్స్.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6గ్యరేంటిలను అన్నివర్గాల ప్రజలకు పక్కగా అమలు చెయ్యాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి పెంచాలని, భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీగా,యువజన సంఘంలుగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. పై సమస్యలు పరిష్కరించనిచో మండల, జిల్లా ఆఫీసుల ముందు నిరాహార దీక్షలు చేపడుతమన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ముఖ్య నాయకులు ఆనందం, స్టాలిన్, మహేందర్, రమేష్, శ్రీకాంత్, అరుణ్ కుమార్, కృష్ణ, భాగ్యరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగుల కార్పొరేషన్ను చేర్చాలి.

**-5శాతం వికలాంగులకు కేటాయించాలి.**

**-బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాల నర్సింలు**

చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) మార్చి :



24 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 మార్చి 17నాడు ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీ కార్పొరేషన్ లతో పాటు వికలాంగుల కార్పొరేషన్ ను చేర్చాలని మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాల నర్సింలు డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ కార్పొరేషన్స్ ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000కోట్ల రూపాయలతో 5లక్షల మంది నిరుద్యోగులకు 1లక్ష నుండి 4 లక్షల వరకు లోన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది.ఈ పథకం ద్వారా 25,000 మంది నిరుద్యోగ వికలాంగులకు మేలు జరుగుతుంది.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో 5శాతం ప్రత్యేకంగా వికలాంగులకు కేటాయించాలి.ఎస్సీ,ఎస్టీ,బీసీ కార్పొరేషన్ విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఎక్కడ కూడా వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తామని పేర్కొనలేదు.రాష్ట్ర ప్రభుత్వం మిగతా కార్పొరేషన్లకు ఇస్తున్న ప్రాధాన్యత వికలాంగుల కార్పొరేషన్ కు ఇవ్వడం లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలన వికలాంగుల కార్పొరేషన్ దివాళా తీసే పరిస్థితి ఏర్పడింది.రాజీవ్ యువ వికాసం పథకం అమలు కోసం విధి విధానాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి.రాజీవ్ యువ వికాసం పథకం అమలు కోసం ఎస్సి,ఎస్టీ,బీసీ,కార్పొరేషన్స్ ఇచ్చిన నోటిఫికేషన్స్ ను సవరణ చేసి,వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా తిరిగి నోటిఫికేషన్ జారీ చెయ్యాలని అన్నారు.వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయకుండా లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం అంటే వికలాంగులను మోసం చేయడమే అవుతుంది.రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగుల కార్పొరేషన్ను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

### బీరప్ప పూజ జాతర కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,



ధారూర్ మర్చి 24(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామంలో సోమవారం నాడు బీరప్ప ఆలయం వద్ద జరిగిన పూజ జాతర కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ అధ్యక్షులు,వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,ఈ కార్యక్రమంలో ధారూర్ మండలం,వికారాబాద్ మండలం వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సరైన సమయంలో చికిత్స తీసుకుంటే క్షయ నయం అవుతుంది.

**-టిబి. సూపర్వైజర్ రహత్ అలీ**




**కోడంగల్ మార్చ్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :**

సరైన సమయంలో క్షయ చికిత్స తీసుకుంటే క్షయ నయమవుతుందని టిబి. సూపర్వైజర్ రహత్ అలీ, ప్రిన్సిపాల్ నిల్లి మేరీ లు అన్నారు, ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విధ్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా టిబి. సూపర్ వైజర్ రహత్ అలీ, ప్రిన్సిపాల్ నీలి మేరీ మాట్లాడుతూ రెండు వారాలకు మించిన దగ్గు, ఆకలి లేకపోవడం బరువు తగ్గడం ఇటువంటి లక్షణాలు ఉంటే కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి సంబంధించి పరీక్షలు అందుబాటులో ఉన్నాయని లక్షణాలు ఉన్నవాళ్లు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు, ఒకవేళ ఈ పరీక్షల్లో పాజిటివ్ వస్తే ఆరు నెలలు ఉచితంగా మందులు ఇవ్వనట్లు తెలిపారు, ప్రతినెల 1000 రూపాయలు రోగి ఖాతాలోకి నేరుగా జమ చేస్తామని డబ్బుతో రోగి పౌష్టిక ఆహారం తినడానికి కోసం ఉపయోగపడుతుందన్నారు, నర్సింగ్ విద్యార్థులు భవిష్యత్తులో రెండు వారాలకు మించిన దగ్గు, ఆకలి మందగించడం, సాయంత్రం జ్వరం రావడం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి ఉన్నట్లు అనుమానం ఉంటే సమీప ఆరోగ్య కేంద్రానికి రోగిని పంపించాలన్నారు, క్షయరోగిని ద్వేషించకుండా వారిపట్ల సానుకూలంగా ఉండాలన్నారు, క్షయ వ్యాధి ఉండి మందులు వాడుతున్న రోగుల కుటుంబ సభ్యులకు కూడా క్షయ పరీక్షలు నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చాంద్ ఖాన్ మక్తలో కోటి తలంబ్రాల దీక్ష

**-భక్తితో వడ్లను ఒలిచి రామకోటి రామరాజుకు అందజేశారు**

**-ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు**




**రాయపోల్ మార్చి 24 ప్రజా జ్యోతి**

శ్రీరామనవమి నాడు కన్నుల పండుగగా జరిగే భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా సోమవారం నాడు వర్గల్ మండల్ చాంద్ ఖాన్ మక్త గ్రామంలో భక్తులు గోటితో వడ్లను ఒలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ రెండోసారి మా గ్రామానికి తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఈదురు గాలులకు సూచిక బోర్డు నే లమట్టం






**-త్రుటిలో తప్పిన పెను ప్రమాదం**

**కొడంగల్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ పట్టణంలో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో హైదరాబాద్-యాద్గిర్ రహదారిపై కొడంగల్ పట్టణంలోని ఈసార్ పెట్రోల్ బంక్ సమీపంలో భారీ సూచిక బోర్డు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకులకు తీవ్ర అంతరాయం కలిగింది, హైదరాబాద్ -యాదగిర్ రహదారిపై ఏర్పాటు చేసిన పట్టణాల పేర్లు, కిలోమీటర్లు సూచించే బోర్డు నాసిరకంగా ఏర్పాటు చేయడంతో చిన్న గాలులకే పడిపోతున్నాయి, గతంలోనూ టోల్ గేట్ పై వేసిన పైకప్పు చిన్న ఈదురుగాలులకే నేలమట్టమయిందని నాసిరకంగా రోడ్డు నిర్మాణ పనులు జరగడంతోనే సూచిక బోర్డు కూలిపోయిందని స్థానికులు చెబుతున్నారు, ఆ సమయంలో బులోరా వాహనంలో ప్రయాణికులు వెళ్తుండగా కొన్ని సెకన్లు ఆలస్యమైనా పెను ప్రమాదం జరిగేదని మిగతా వాహనాలేవి రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న కోడంగల్ ఎస్సై జివి. సత్యనారాయణ



హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని భారీగా వాహనాలు ఆగిపోవడంతో జెసిబి , క్రేన్ సహాయంతో తొలగించారు, ఇంత జరిగిన హైవే సిబ్బంది మాత్రం స్పందించలేదని నాసిరకం పనులు చేసి వదిలిపెడితే ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదారులు ఆరోపించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారికిష్టారెడ్డి**

**రాయపోల్ మార్చి 24 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండల కేంద్రంలోని బొడ్డు భాస్కర్ గుని ఎల్లం మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతి చెందిన బొడ్డు భాస్కర్ కుటుంబానికి 50 కిలోల బియ్యం గూని ఎల్లం కుటుంబానికి 50 కిలోల బియ్యం రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి అందజేశారు రాయపోల్ మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం మృతి చెందిన బొడ్డు భాస్కర్ ,గూని ఎల్లం కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్, సత్తు గారి కిష్టారెడ్డి మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గూని ఎల్లం ,బొడ్డు భాస్కర్ అతి చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమని, వారు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని అలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రావద్దన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. అతి చిన్న వయసులో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండి వారి పిల్లలను ఆదుకునే విధంగా ఉండాలన్నారు మృతి చెందిన వారికి చిన్న పిల్లలు ఉండడంతో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెటి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, పాపని నరేష్, మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, నాయకులు నవీన్,మాసాన్ పల్లి కనకయ్య,మాసాన్ పల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావు సహకారంతో సిసి రోడ్ల నిర్మాణం

**-మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు**

**తొగుట మార్చ్ 24 (ప్రజా జ్యోతి ):**

మండలంలోని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహకారంతో మండలంలోని వెంకట్రావు పేట NREGS లో మంజూరైన పది లక్షల సిసి రోడ్డు పనులను గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఎంపీ సహకారంతో ఇకముందు కూడా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామని మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి కత్తుల రమేష్ నంట స్వామి రెడ్డి స్వామి గౌడ్ కార్యదర్శి రవికుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ డి పెంటోజి కత్తుల నరేష్ పిట్ల వెంకటి శివయ్య మురళి గ్రామ పెద్దలు పాల్గొన్నారు





# ఆశ వర్కర్లను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

**-ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**

రాయపోల్ మార్చి 24 ప్రజా జ్యోతి




రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశా కార్యకర్తలు సమయత్తమవుతున్న తరుణంలో ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆశా కార్యకర్తల యూనియన్ రాయపోల్ మండల అధ్యక్షులు సుజాత, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బాలమణి అన్నారు. సోమవారం కమిషనర్ కార్యాలయం ముట్టడిని అడ్డుకోవడానికి ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి రాయపోల్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలి. అర్హతలను బట్టి పదోన్నతి కల్పించాలని అలాగే పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసమే వైద్య ఆరోగ్య శఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం కనీసం నిరసన వ్యక్తం చేసే హక్కును కూడా కాలరాస్తూ ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం శ్రమకు తగ్గ వేతనం కల్పించాలని పని ఒత్తిడి తగ్గించాలని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, రజిత, నవిత, లక్ష్మి, యాదమ్మ, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని

**-ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు.**




తొగుట మార్చ్ 24( ప్రజా జ్యోతి ):

సోమవారం సిఐటియు ఆధ్వ ర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరు తూ హైదరాబాదులోని వైద్య ఆరోగ్యశాఖ కమిష నరేట్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న ఆశా కార్యకర్తల ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించ కుండా ఆశా కార్యకర్తలు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. తమ న్యాయమై న డిమాండ్ ఫిక్సిడ్ వేతనం రూ. 18 వేలు అందిం చాలని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిం చాలని కోరారు. ఆశా లను అరెస్టులు చేసి ఉద్య మాన్ని ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్. శారద, వద్దే వినోద, కే. యాదమ్మ, జే. పద్మ, పుష్పలత, జె. భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

# చందాపూర్ లో ఎన్.ఆర్.ఈజీ.ఎస్ సీసీ రోడ్డు పనులు ప్రారంభం



తోగుట మార్చ్24 (ప్రజా జ్యోతి):

మండలంలోని చందాపూర్ గ్రామంలో రూ10.లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి చెరుకు శ్రీనివాసరెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు పది లక్షలు మంజూరు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపాల్ రెడ్డి.చందా సత్తయ్య.మాజీ సర్పంచ్ బెజగామ కిష్టయ్య. తాజా మాజీ ఉపసర్పంచ్ తుప్పతి రామచంద్రం. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆత్మకూరి రాజు కృష్ణ.స్వామి.యువ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**-మున్సిపల్ కమిషనర్ నాగేందర్**



చేర్యాల(ప్రజాజ్యోతి):

పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడి బజారు లో మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి -రమాదేవి జ్ఞాపకార్థం ఆయన మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి మనమడు నిమ్మ నిఖిల్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగేందర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నిఖిల్ రెడ్డి ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన రోడ్డు మార్గం కావడంతో నిత్యం ప్రయాణికుల రద్దీ ఉంటుందని, వేసవికాలంలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు యువజన నాయకుడు నిమ్మ నిఖిల్ రెడ్డి తెలిపారు. బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రజక సంఘం



జగదేవ్ పూర్ : మార్చి 24(ప్రజాజ్యోతి )

మండల కేంద్రమైన జగదేవ్ పూర్ గ్రామానికి చెందిన రాచకొండ బుచ్చమ్మ (73) అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ మండల రజక సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి మండలంలోని రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రజకుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి ఆర్థికంగా సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల రజక సంఘం నాయకుల సహాయ సహకారాలతో వివిధ సామాజిక కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి వడ్లకొండ శ్రీనివాస్ రాచకొండ బాల్ నరసయ్య అక్కారం నర్సింలు రాచమల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతి అందజేత! క్రీడలు మనోధైర్యాన్ని

**-సత్సంబంధాలను పెంచుతాయి!**

చిన్నకోడూర్, మార్చి 24 (ప్రజా జ్యోతి):



మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని క్రీడలు అనేటివి యువతకు మానసిక ఉల్లాసంతో పాటుగా శారీరక దారుఢ్యాని అదేవిధంగా యువతలో సత్సంబంధాల్ని పెంచుతాయని. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.మిట్టపల్లి బైండ్ల మల్లవ్వ, రాజయ్య జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో మనవడు మిట్టపల్లి. గణేష్ నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి. ఈ సందర్భంగా జంగిటి. శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ క్రీడ అనేది కసితో ఆడేది కాదని కోపతాపాలకు పోయేది కాదని ఆటను ఆట విధంగా ఆడితే విజయం తన బానిస అవుతుందని .యువతలో సంబంధాలు పెంపొందిస్తుందని యువత పెడదారి పట్టకుండా మంచిని అలవారుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బొల్లం .కుమార్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు పంతం. శ్రీనివాస్,గ్రామయువకులుఆకుల .శివకుమార్,పంతం .సాయికిశోర్, మల్లయ్య కనకయ్య, పరశురాములు కట్కూరి శ్రీనివాస్, కుల సంఘాల నాయకులు, గ్రామ యువత, క్రీడాకారులుతదితరులు పాలుగోన్నారు.

# 27న తైబజార్ వేలంపాట

**రాయపోల్, మార్చి 24 (ప్రజా జ్యోతి):**



దౌల్తాబాద్ మండల కేంద్రమైన దౌల్తాబాద్ తైబజార్ వేలంపాట ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పంచాయతీ అధికారి సయ్యద్ గఫూర్ ఖాద్రీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయలో ఉదయం 11:30 గంటలకు తైబజార్, పశువుల సంత నిర్వహణ కోసం వేలంపాటలో పాల్గొనేవారు రూ. 10 వేల చొప్పున డిపాజిట్ చేయాలన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు గ్రామపంచాయతీకి ఏ విధంగా బకాయిలు ఉండరాదని తెలిపారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**చేర్యాల ప్రజాజ్యోతి:**

మండలం లోని రాంపూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. మాజీ సర్పంచ్ దినేష్ తివారి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దినేష్ తివారి మాట్లాడుతూ సి సి రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శవల్ల కిష్టయ్య, బండారి శ్రీశైలం, దొడ్డి వెంకటయ్య, రాజయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు**

**చేవెళ్ల మార్చి 24(ప్రజా జ్యోతి):**



15వ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా మంగళవారం చేవెళ్ల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని ఎంపీడీవో హిమబిందు ప్రకటన విడుదల చేశారు. మాహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేవెళ్ల మండలంలోని 37 గ్రామపంచాయతీలు అనుబంధ గ్రామాలలో ఏప్రిల్ ఒకటి 2023 నుంచి మార్చి 31 2024 వరకు ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజికతనికి జరుగుతుందన్నారు. ఇందులో కూలీలకు చెల్లించిన వేతనములు పనుల నాణ్యత ఇతర పనులపై సమగ్ర నివేదికలను 25 మార్చి 2025 ఉదయం 10 గంటలకు చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదికలో పరిశీలిస్తారని తెలిపారు.

# రైతుల పంటలకు నీళ్ల అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

**చేర్యాల ప్రజాజ్యోతి:**



అవకాశం ఉన్నా చేర్యాల ప్రాంత చెరువులు, కుంటలను తపస్ పల్లి రిజర్వాయర్ ద్వారా నీళ్లను నింపకుండా నిర్లక్ష్యం వహించిన కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత నాయకులు, ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించి ఎండిపోతున్న రైతుల పంటల కు నష్టపరిహారం ఎకరాకు 50 వేల చొప్పున అందించాలని తపస్పల్లె రిజర్వాయర్ ను వెంటనే దేవాదుల నీటితో నింపి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట, మండలాల రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చేర్యాల ప్రాంత రైతాంగం పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో సిపిఎం ఆధ్వర్యంలో ఇక్కడి రైతాంగానికి మద్దతుగా రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలా లు భౌగోళికంగా సముద్ర మట్టానికి 5 వందల అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల రైతుల పంటలు ఎండిపోవడం జరుగుతున్న దృష్ట్యా గత ప్రభుత్వాలు ముందుచూపుతో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా తపస్ పల్లి రిజర్వాయర్ ను నిర్మించి ఇందులో నుండి కాలువల ద్వారా నాలుగు మండలాలలో నీ చెరువులు, కుంటలను నింపేందుకు ప్రణాళిక బద్ధమైన ఏర్పాట్లు ఉన్నప్పటికీ ఈ సంవత్సరం అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు రైతుల పట్ల ముందు చూపు లేకుండా ఏమాత్రం చిత్తశుద్ధి చూపకుండా నీళ్లను నింపకుండా నిర్లక్ష్యం వహించారని రాబోయే కరువులు గుర్తుచేస్తూ సిపిఎం పార్టీ గత రెండు నెలల నుండి అధికారులకు వినతి పత్రాలు, పత్రికా ప్రకటనలు, ఎండి పోతున్న చేనులను సందర్శించడం లాంటి కార్యక్రమాలు చేసినప్పటికీ ఏమాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోని కారణంగా ఈరోజు చేర్యాల ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోయారని రైతుల పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీళ్లు తగ్గడంతో కొత్తగా రైతులు బోరు బావులను తవ్వుకున్న నీళ్లు రాక పోగా రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు జరిగిన ఈ నష్టానికి కారణం అధికార పార్టీ ప్రభుత్వమని, ఇక్కడి ప్రాంత అధికార ప్రజా ప్రతినిధు లే అని ఇందుకు పూర్తి బాధ్యత అధికార కాంగ్రెస్ పార్టీ వహించి ఎండిపోయిన రైతుల పంట పొలాలను సంబంధిత అధికారులతో పరిశీలించి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇప్పించాలని, రాబోయే రోజుల్లో చేర్యాల ప్రాంతంలో పశువులకు నీళ్లు తాగేందుకు కూడా కరువు వచ్చే పరిస్థితులు ఉన్నాయని ఈ పరిస్థితుల దృష్ట్యా వెంటనే తపస్ పల్లి రిజర్వాయర్ ను దేవాదుల నీళ్లతో నింపి ఈ ప్రాంత చెరువులను, కుంటలను నింపాలని లేని పక్షంలో చేర్యాల ప్రాంత రైతాంగం పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వ తీరును మార్చేందుకు రైతాంగంపై కనికరము లేని ఈ ప్రభుత్వంపై తిరుగుబాటు పోరాటాలు నిర్వహించాలని రైతులంతా ఏకమై సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దతునిస్తూ పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, అలేటి యాదగిరి,చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్,కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎం డి షఫీ మండల పట్టణ ,కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయినీ మల్లేశం,రాళ్లబండి భాస్కర్, రాళ్లబండి చందు,ఎర్రబోస్ అశోక్, మోకు దేవేందర్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, గందాల బాలు,నాగపురి కనకయ్య, బుట్టి చందు,మోకు ఇంద్రం, స్వర్గం శ్రీకాంత్, తేలు ఇస్తారి,చక్రపాణి, బాలస్వామి, గుండ్ర రవీందర్, దండ్ల రమేశ్, నర్సింగ రావ్,గర్నపల్లి చంద్రం, పండుగ యాదగిరి,ఆముదాల రంజిత్ రెడ్డి, తాడూరి భరత్,బొడిగాం. రాంరెడ్డి, బూరుగు సత్తయ్య, కొంగరి కృష్ణమూర్తి, నూర్ బి, దొనికల కనకవ్వ, ఉల్లంపల్లి సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నాడు పట్టాలి ఇచ్చి నేడు గుంజుకుంటుంది

**చిన్నకోడూర్ , మార్చి 24 (ప్రజా జ్యోతి):**



మాకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను లాక్కుంటున్నారని, అధికారుల చుట్టూ తిరిగి మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని అల్లిపూర్ ఎస్సీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ కోసం అదే గ్రామానికి చెందిన తడిసిన సురేందర్ రెడ్డి వద్ద 1994 సంవత్సరంలో ప్రభుత్వమే 9 సర్వే నెంబర్ లో 0.35 గుంటలు, 261 సర్వే నెంబర్ లో 0.37 గుంటలు కొనుగోలు చేసి తాహ శీల్దార్ కార్యాలయం ప్రోసిడింగ్ లేక నెంబరు హెచ్/4379/94 ద్వారా ఎస్సీలకు ఇచ్చారన్నారు. తడిసిన సురేందర్ రెడ్డి మృతి చెందడంతో అతని భార్య తడిసిన శైలజ పేరు మీదికి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం మాకిచ్చిన భూమిని తాహాశీల్దార్ కార్యాలయం లో వారు పేరును తొలగించకపోవడంతో రికార్డుల్లో వారి పేరు మళ్లీ వస్తుందన్నారు.ఇచ్చిన భూములు గుంజుకోవడానికి పట్టాదారు తీవ్ర ప్రయత్నాలుచేస్తున్నాడన్నారు.పోలీసులు పట్టాదారు చెప్పింది విని మాపై ఒత్తిడి తీసుకు వస్తున్నారన్నారు. ఈ స్థలం పోలీసులదే అన్నవిధంగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. దళితులంటే ప్రభుత్వానికి, అధికారులకు చులకనగా కనబడుతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు మా సమస్యను పరిష్కరించకపోతే రిలే నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. తహసిల్దార్ హరికిరణ్ కుమార్..వివరణజి అల్లిపూర్ గ్రామ ఎస్సీ కాలనీ వాసులకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇచ్చిన మాట వాస్తవమేఅన్నారు. ప్రభుత్వం నుండి కాలనీవాసులకు ఇచ్చిన స్థలాన్ని ఎస్సీలకు ఇచ్చి మిగులు స్థలాన్ని రైతుకు ఇస్తామని,ఈ సమస్యను వారం రోజుల్లోగా పరిష్కరిస్తామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూలబ్ధిదారులు రాదావ్వ, లచ్చవ్వ, మల్లవ్వ, లక్ష్మి, దుర్గవ్వ, బాలవ్వ, కనకతార తదితరులు పాల్గొన్నారు

# వన్ నేషన్ - వన్ ఎలక్షన్ కార్యక్రమములో కైతాపురం జితేందర్

**శేరిలింగంపల్లి, మార్చ్ 24 (ప్రజాజ్యోతి):**



హఫీజ్ పేట్ డివిజన్ ,హుడా కాలనీ పార్కులో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో ,వన్ నేషన్ - వన్ ఎలెక్షన్ డివిజన్ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ రమణయ్య అధ్యక్షతన , ఏర్పాటు చేసిన వన్ నేషన్-వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పించడం జరిగింది,ముఖ్య అతిథిగా, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ పాల్గొన్నారు,ఈ యొక్క వన్ నేషన్-వన్ ఎలక్షన్ గురించి ప్రజల నుండి మంచి స్పందన లభించడంతో పాటు, వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వన్ నేషన్ - వన్ ఎలక్షన్ గురించి మాట్లాడడం జరిగింది,ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,రాంచెందర్ , వెంకటేశ్వర్లు, రామ్ రెడ్డి,బలరాజ్ , రామ్ మోహన్,వినయ్,రాము,కిష్టయ్య ,నవీన్ , పంతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భూములిస్తే రైతుల జీవనోపాధి ఏం కావాలి

**- భూసేకరణ నోటిఫికేషన్ రద్దుకై కలెక్టర్ కు రైతుల వినతి**
**- నోటిఫికేషన్ రద్దు చేసేలా ప్రభుత్వానికి నివేదిస్తామన్న కలెక్టర్**

యాచారం, మార్చి 24 (ప్రజాజ్యోతి):

పారిశ్రామిక పార్కు కోసం భూ సేకరణ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనిచ్చే ప్రసక్తే లేదని భూసేకరణను కచ్చితంగా అడ్డుకుంటామని మొండి గౌరెల్లి రైతులు అన్నారు. మొండిగౌరెల్లికి చెందిన రైతులు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని వినతి అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. గ్రామంలోని పలు సర్వే నెంబర్లలో పట్టా, అసైన్డ్ భూములకు గాను 821 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు కోసం భూసేకరణ చేస్తామండంతో రైతులు ఒక్కసారిగా ఆందోళనకు లోనయ్యారని కలెక్టర్కు విన్నవించారు. తమ పూర్వీకుల నుంచి భూములు సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లోనూ సెంటు భూమి కూడా ఇచ్చేది లేదని మొరపెట్టుకున్నారు. భూములు ఇస్తే తమ జీవనోపాధి ప్రశ్నార్థకమవుతుందని నోటిఫికేషన్ రద్దుచేసి రైతులకు అండగా నిలవాలని ప్రాధేయపడ్డారు. అనంతరం



కలెక్టర్ రైతులతో మాట్లాడారు. మొండి గౌరెల్లికి చెందిన రైతులు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తారని విషయం పలువురి ద్వారా తెలుసుకున్నానని స్వయంగా పరిశీలించి నోటిఫికేషన్ రద్దు చేసేలా నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మేకల యాదగిరి రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, బండి మీద కృష్ణ, తాండ్ర రవీందర్, గుర్రం భాస్కర్ రెడ్డి, మాధం జంగయ్య, నక్కబాల్ రాజ్, మర్రిపల్లి బాలరాజ్, నక్క శ్రీనివాస్ యాదవ్ తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# పౌల్ట్రీ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీఓ




యాచారం, మార్చి 24 (ప్రజాజ్యోతి):

యాచారంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా యాచారంలో నిర్మిస్తున్న పౌల్ట్రీ షెడ్ ను, నర్సరీ ని ఎంపీడీవో సోమవారం పరిశీలించారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రణాళిక మేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన షెడ్డును నిర్మాణం ప్రారంభమైన నుంచి ఐదు నెలల వ్యవధి గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏకకాలంలో ఒకే సారిగా షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో మొక్కల పెంపకం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. నర్సరీలో ఏపుగా మొక్కలు పెరిగేలా చూడాలని క్షేత్ర నిర్వాహకులకు సూచించారు. వేసవి దృష్ట్యా మొక్కలకు క్రమం తప్పకుండా నీళ్లు అందించాలన్నారు. ఎంపీడీవో వెంట ఏపీఓ లింగయ్య తదితరులు ఉన్నారు.

# మొయినాబాద్ పోలీస్ శాఖ తప్పిపోయిన పాపని గంట వ్యవధిలోనే ఆచూకీ కనిపెట్టి ఆ పాపని తల్లిదండ్రులకి అప్పగించడం అభినందనీయం

మొయినాబాద్ మార్చి 24(ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చిల్కూర్ లో నివసిస్తున్న రాహుల్ కుటుంబంతో కలిసి ఉంటున్నారు. రాహుల్ సోమవారం నాడు సాయంత్రం కూరగాయలు కొనడానికి తన కుటుంబం తో కలసి కూరగాయలకు వెళ్లగా అక్కడ తన కూతురు తప్పిపోవడం గమనించిన రాహుల్ వెంటనే మొయినాబాద్ పోలీస్ వారికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న మొయినాబాద్ పోలీస్ వారు పాపని ఒక గంట వ్యవధిలోనే ఆచూకీ కనిపెట్టి ఆ అమ్మాయి తల్లిదండ్రులకి అప్పగించడం జరిగింది. పోలీస్ వారు చాకచక్యంగా వ్యవహరించి పిర్యాదు చేసిన వెంటనే ఎటువంటి ఆలస్యం చేయకుండా తన పాపని వెతికి అప్పగించినందుకు పాప తల్లిదండ్రులు సీఐ పవన్ కుమార్ రెడ్డి కి మరియు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.




# విశ్వకర్మ ఎంప్లాయిస్ డెవలప్మెంట్ కార్యవర్గ ఎన్నిక

**- జిల్లా నూతన అధ్యక్షులుగా పోలోజు కృష్ణమాచారి**

యాచారం, మార్చి 24 (ప్రజాజ్యోతి):



విశ్వకర్మ ఎంప్లాయిస్ డెవలప్మెంట్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్షులుగా పోలోజు కృష్ణమాచారిని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ ప్రధాన కార్యదర్శి తుముల నాగాచారి, కోశాధికారి నరసింహ చారి ఇతర రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి విఈడిఎఎస్ జిల్లా కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో నూతన అధ్యక్షులుగా పోలోజు కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శిగా రాజేంద్ర చారి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా సురేంద్ర చారి, ఏసీ కమిటీ మెంబర్లుగా రవీంద్ర చారితోపాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ద్వారా ఉద్యోగుల సమస్యలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి కృష్ణమాచారి కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగజన్ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోండి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

హయత్ నగర్ వినాయక్ నగర్ కమ్యూనిటీ హాల్ లో అలీ యావర్ జంగ్ జాతీయ భాషణా, వినికిడి సాధన, దివ్యాంగుల సంస్థ దివ్యాంగజన్, కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఏఎల్ఐఎంసిఓ వారు సంయుక్తంగా వినాయక నగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, ఆసరా సర్కిల్ 3ఏ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి దివ్యాంగజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ వినికిడి శ్రావణ దివ్యాంగుల సంస్థ వివిధ రకాల అంగవైకల్యం ఉన్న వారికి మేము ఉచితంగా పరీక్షలు చేసి పరికరాలను అందజేస్తామని వారు తెలియజేశారు. వైద్య శిబిరానికి దాదాపు 90- 100 మంది వరకు సీనియర్ సిటిజన్స్ వినికిడి లోపం, కీళ్ల, నడుము, మేడ నొప్పులకు పరీక్షలు నిర్వహించి, వీరికి అవసరమైన వినికిడి యంత్రాలు, చేతి



కర్రలు, మెడ, నడుము బెల్టు లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి వినాయక నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కళ్లెం శంకర్ రెడ్డి, ఆసరా కమిటీ పాటి యాదిరెడ్డి, జగన్మోహన్, వినాయక నగర్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కె.ఎల్. ఎన్ రెడ్డి, కార్యదర్శి కృష్ణ, కోశాధికారి పులిపలుపుల సత్తయ్య, రాజారావు, వెంకట్ రెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది, వివిధ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు బాధ్యతగా ట్యాక్స్ కట్టి యెన్కెపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

మొయినాబాద్ మార్చ్ 24 (ప్రజా జ్యోతి)



ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా ఉండి కచ్చితంగా ట్యాక్స్ కట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి లో బిల్ కలెక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో ఇంటి పన్నులు వసూలు చేయడానికి వెళ్లి మున్సిపాలిటీ లోని నివాసులకు అవగాహనా మరియు చైతన్య పరుస్తూ ఇంటి పన్నులు కట్టడం వల్ల మున్సిపాలిటీ లో వచ్చే అవకాశాల కోసం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్, మాధవి, బైండ్ల నరసింహ, ఎంగని భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న విద్యుత్ శాఖలో గ్రీవెన్స్ డే

-ఎస్ సి పాల్ రాజు


నాగర్ కర్నూల్, మార్చ్ 24 ప్రజా జ్యోతి



విద్యుత్ వినియోగదారుల సమస్యలపై నాగర్ కర్నూల్ పట్టణంలోని హెచ్ బి కాలనీలోని విద్యుత్ శాఖ ఎస్.సి ఆఫీసు ఆవరణలో ఈనెల 27న సి.జి.ఆర్.ఎఫ్ (కన్స్యూమర్స్ గ్రీవెన్స్ డే సెల్ ఫోరం)హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎస్.సి.పాల్ రాజు,డి.ఈ.రవికుమార్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు తెలిపారు.సమస్యల పరిష్కారానికి వినతులు ఇచ్చేవారు తమ ఆధార్ కార్డు,విద్యుత్ బిల్లు రసీదు తీసుకొని రావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం 27న. ఉ : 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నాగర్ కర్నూల్ సర్కిల్ పరిధిలోని వివిధ మండలాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్. సి పాల్ రాజు కోరారు.

## అప్పుల బాధ తాళలేక యువకుడి ఆత్మహత్య..

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 24




అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెల్దుర్తి మండలం శెట్టిపల్లి కలాన్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన పడిగే అనిల్ కుమార్ 26 సం", శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగాడు. అనంతరం అనిల్ కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి తను పురుగుల మందు తాగానని చెప్పగా, వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న తన తండ్రి, అనిల్ కుమార్ ని హుటాహుటిన మెదక్ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించాడని, మృతుడి మామ సిద్ధిరాములు సోమవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపారు.

## బీరప్ప కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సిర్గాపూర్ మార్చి 24(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గార్డేగమ గ్రామంలో సోమవారం బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, కూతురు శ్రేయ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయన వెంట మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలాజీ రావు, కేరోబా రావు, పండరి గౌండ, కురుమ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్..



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 24

తమ సమస్యలను పరిష్కరించాలని, హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని, ఎన్నికల హామీలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి, ఇందిరాపార్కు వద్ద ధర్నాకు బయలుదేరిన 34 మంది ఆశ వర్కర్లను, ముందస్తు సమాచారం,అధికారుల సూచన మేరకు మెదక్ జిల్లా తూప్రాన్ టోల్గేట్ వద్ద ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు.

# మృతదేహాలను వెలికి తీసేవరకు నిష్క్రమించవద్దు





**-ఎల్ బి సి సొరంగంలో.. కొనసాగుతున్న సహాయక చర్యలు**

**-సొరంగం వద్ద ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమించండి**

**-సీఎస్కు ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

నాగర్ కర్నూల్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

గత నెల 22వ తేదీన సొరంగంలో జరిగిన సంఘటనలో మృతి చెందిన కార్మికులను వెలికి తీసేంతవరకు నిష్క నిష్క్రమించవద్దని ఏజెన్సీలకు ఉన్నత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీ కమిటీ హాల్లో ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదానికి సంబంధించిన కొనసాగుతున్న సహాయక చర్యలు పురోగతిని ముఖ్యమంత్రి ఉన్నత అధికారులతో సమీక్షించారు. సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నత అధికారులు రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. సమావేశంలో నెల రోజులుగా ప్రమాదస్థితిలో కొనసాగుతున్న సహాయక చర్యలు అవాంతరాలు పురోగతి పై విపత్తు నిర్వహణ విభాగం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ కల్నల్ పరీక్షిత్ మెహర, ముఖ్యమంత్రి కి వివరించారు. సొరంగంలోపల కేంద్ర రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాలతో పాటు ప్రైవేట్ సంస్థలని కలిసి 25 ఏజెన్సీలు సహాయక చర్యలు నిరంతరాయంగా పాల్పంచుకుంటున్నాయని వివరించారు. ఈ సహాయక చర్యలు 700 మంది సిబ్బంది నిమగ్నమైనట్టు వివరించారు. అదేవిధంగా సొరంగంలో కూలిన రాళ్లు టిబిఎమ్ విడిభాగాలను వెల్డింగ్ చేసి, బయటకు తీస్తున్నామని ఎప్పటికప్పుడు అక్కడ పేర్కొన్న మట్టి రాళ్ల దిబ్బలు కూడిక ఊట నీటిని బయటకి తొలగిస్తున్నామని తెలిపారు. దీంతోపాటు రెస్కు ఆపరేషన్ కళ్లకు కట్టించేలా ప్రమాదం జరిగిన రోజు నుండి నేటి వరకు ఇప్పుడున్న పరిస్థితుల ఫోటోలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉన్నత అధికారులు ప్రదర్శించారు. సొరంగం 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాద సంఘటన జరిగినందువల్ల గాలి వెలుతురు తక్కువ ఉండడంతో సహాయక చర్యలు సంక్లిష్టంగా సాగుతున్నాయని అధికారులు సూచించారు. ప్రమాదం సంభవించిన ప్రాంతం లో 30 మీటర్ల అత్యంత ప్రమాదకర జోన్ గా గుర్తించినట్లు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జి ఎస్ ఐ ఎన్ డి ఆర్ ఐ శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాల్సి ఉంటుందని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సొరంగంలో ప్రమాదానికి గురైన కార్మికుల ఆచూకీ కనుక్కునేందుకు అత్యంత ప్రాధాన్యమి ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. ఈ విపత్తు సమయంలో చేపట్టాల్సిన అత్యవసర పనులకు కేంద్రం నుంచి అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ఉన్నత అధికారులకు రెస్క్యూ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా సొరంగం వద్ద ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ సిఎస్ శాంత కుమారికి సీఎం ఆదేశించారు ఈ సమావేశంలో తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ ఎన్ డి ఆర్ ఎఫ్ ఎన్ జి ఎస్ ఐ సింగరేణి హైడ్రా ఫైర్ సర్వీసెస్ ప్రతినిధులు ఎస్ఎల్బీసీ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కంపెనీ ఎండి పంకజ్ గౌడ్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఎస్పీ తదితరులు పాల్గొన్నారు

## క్షయ నిర్మూలనలో అందరూ సహకరించాలి

**-క్షయ రహిత జిల్లాగా చేయడమే లక్ష్యం**

**-జిల్లా వైద్యాధికారి కె.వి.స్వరాజ్యలక్ష్మి**

నాగర్ కర్నూల్,మార్చ్ 24 ప్రజా జ్యోతి






క్షయ నిర్మూలనలు అందరు సహకరించాలని క్షయ రహిత జిల్లాగా చేయడమే వైద్య సిబ్బంది లక్ష్యమని జిల్లా వైద్యాధికారి కేవీ.స్వరాజ్యలక్ష్మి అన్నారు.పాత కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కె.వి. స్వరాజ్యలక్ష్మి సోమవారం ప్రపంచ టీబి నిర్మూలన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అందరిచే క్షయ నిర్మూలనే ప్రతి ఒక్క వైద్య సిబ్బంది జీవిత ఆశయమని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట దాస్,ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్,వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ అభిరామ్,డాక్టర్ వాణి,డిపిఓ రేనయ్య, ఎం ఎల్ హెచ్ పి లు,పర్యవేక్షణ సిబ్బంది ఎస్ టి ఎస్ శ్రీను,ముక్తార్,ఎస్ టి ఎల్ ఎస్ రాజు కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సత్యారెడ్డి పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన

నాగర్ కర్నూల్, మార్చ్ 24 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) కార్యక్రమం ఆరవ రోజుకు చేరిన సందర్భంగా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలోని ఉద్యానవనాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తాచెదాన్ని తొలగించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిదానాలు చేస్తూ గ్రామస్తులకు మారకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని నిరాక్షరాస్యరైన విద్యార్థులను గుర్తించి వారి వివరాలను నమోదు చేసి గ్రామంలో వృద్ధుల సంఖ్యను లెక్కించి గ్రామంలోని సమస్యలను గుర్తించి పూర్తిస్థాయిలో రికార్డు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ రావు,పంచాయతీ సెక్రెటరీ అన్వేష్,సహాయ 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.